ప్రజాశక్తి
బుధవారం 11 డిసెంబర్ 2024
8 పేజీలు


ఎన్‌టిఆర్


కృష్ణా


జ్యోతిప్రజ్వలన చేసి కృష్ణాతరంగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

యువతలో నైపుణ్యం మెరుగుదలకు చర్యలు

● కృష్ణా తరంగ్-2024 ప్రారంభోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - వన్‌టౌన్ : యువతలో నైపుణ్యం మెరుగుదలకు ప్రభుత్వం కృషి చేస్తోందనిరాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. యువతీయువకుల ఆనందోత్సాహాల తరంగాల మధ్య కష్ణా విశ్వవిద్యాలయ కష్ణా తరంగ్ – 2024 అంతర కళాశాలల యువజనోత్సవం మంగళవారం విజయవాడ కొత్తపేటలోని కాకరపర్తి భావనారాయణ కళాశాల (కేబీఎన్)లో ప్రారంభమయ్యాయి. ఈనెల 12వ తేదీ వరకు జరిగే అంతర కళాశాలల యువజనోత్సవ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి కొల్లు మాట్లాడుతూ యువతలోని ప్రతిభాపాటవాలను వెలికితీసి ప్రోత్సహించేందుకు కష్ణా విశ్వవిద్యాలయం ఓ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అభినందించారు. ఈ ఉత్సవాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తోందని

(మిగతా 2లో)

వర్షం హెచ్చరికలతో రైతుల్లో గుబులు

● మిల్లులకు ధాన్యం తరలింపునకు సన్నాహాలు
● నూర్పిడి పూర్తయి నిల్వ ఉన్న ధాన్యం 6,625 టన్నులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో దక్షిణ కోస్తా ప్రాంతంలో వర్షం కురుస్తుందని వాతావరణశాఖ చేసిన హెచ్చరికలు రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. భారీవర్షాలు కురిస్తే పక్వానికి వచ్చిన వరి పంటకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు. మరోపక్క వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. నూర్పిడి పూర్తయి రైతుల వద్ద నిల్వ ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు సిద్ధమైంది. కృష్ణాజిల్లాలో 6,625 టన్నుల ధాన్యం రైతుల వద్ద ఉందని అంచనా. రెండు రోజుల్లో ఈ ధాన్యాన్ని రైతుల క్షేత్రాలకు సమీపంలోని రైస్ మిల్లులు, అక్కడ ఖాళీ లేకపోతే ఇతర జిల్లాల్లోని రైస్ మిల్లులకు తరలించేందుకు పౌరసరఫరాల సంస్థ సన్నాహాలు చేస్తోంది. దీనిలో భాగంగా అవసరమైన రవాణా వాహనాలను సిద్ధం చేసింది. ధాన్యం తేమ శాతంపైన కొంత మేర సడలింపును పరిశీలిస్తోంది. వర్షాలు కురిస్తే అత్యవసర పరిస్థితుల్లో ధాన్యం తడవకుండా కప్పేందుకు అవసరమైన 1100 తార్పాలిన్ పట్టాలను ధాన్యం నిల్వ ఉన్న మండలాలు, గ్రామాల్లో అందుబాటులో ఉంచింది.



అకాల వర్షాల హెచ్చరికలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కాలపరిమితి పూర్తయిన వరి పంటను కోయించలేని పరిస్థితి ఏర్పడింది. డిసెంబర్ మొదటి వారంలోపు వరి మాగాణుల్లో రెండో పంటగా అపరాలు వెదజల్లాలి. వాతావరణ పరిస్తితులపై ఆధారపడి ఉండే అపరాలు సాగు ఆలస్యమైతే దిగుబడులు తగ్గుతాయి. ఖరీఫ్ సీజన్లో కృష్ణాజిల్లావ్యాప్తంగా 1.51 లక్షల హెక్టార్లలో వరి సాగయింది. దీనిలో 75 శాతం విస్తీర్ణంలోని భూములను 1.25 లక్షల మందికిపైగా కౌలు రైతులు సాగు చేస్తున్నారు. కౌలు రైతులు మొదటి పంట దిగుబడుల్లో అత్యధికం కౌలు చెల్లించాలి. రెండోపంటగా అపరాలు దిగుబడుల ద్వారా మాత్రమే పెట్టుబడులు, రెక్కలకష్టాన్ని మిగుల్చుకోవాలి. ఈఏడాది సకాలంలో అపరాల సాగుకు వాతావరణం సహకరించకపోవడంతో రెండో పంటపై ప్రభావం చూపుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ పెట్టుబడులు, రెక్కల కష్టం దక్కుతాయో లేదోనేని భయపడుతున్నారు.

రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని తరలిస్తున్నాం
సిహెచ్ పద్మాదేవి, పౌరసరఫరాల సంస్థ మేనేజర్, కృష్ణాజిల్లా

వాతావరణశాఖ హెచ్చరికలతో రైతుల వద్ద ఉన్న ధాన్యం నిల్వలను తరలించడానికి చర్యలు తీసుకున్నాం. ధాన్యం తడవకుండా కప్పేందుకు అవసరమైన తార్పాలిన్‌లను మండల అధికారులకు అందించాం. అన్ని మండలాల్లో నిల్వల వివరాలను తీసుకున్నాం. ఈ మొత్తాన్ని రెండు రోజుల్లో తరలించడానికి వాహనాలను సిద్ధం చేశాం.

ఉర్దూ పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి - భవానీపురం : జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ షహజాది మంగళవారం విజయవాడలోని భవానీపురంలోని ఎస్ఎంఎకె ఉర్దూ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాటమంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తమన సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఐపిఎస్ అధికారి షేక్ షేరీన్ బేగం, సర్వే కమిషనర్ ఆఫ్ వక్ఫ్, ఉమ్మడి కష్ణా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ రబ్బాని పాల్గొన్నారు.


ఉర్దూ పాఠశాలను తనిఖీ చేస్తున్న జాతీయ మైనారిటీ కమిషనర్ సభ్యులు షహజాది

13న స్వర్ణాంధ్ర@2047కు సిఎం శ్రీకారం

● ఏర్పాట్లపై కలెక్టర్ లక్ష్మీశ సమీక్ష

పజాశక్తి-విజయవాడ : ఈ నెల 13న విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర@2047కు శ్రీకారం చుట్టనున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. పది థీమ్‌లపై ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, డిసిపిలతో కలిసి జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సభకు కృష్ణా, గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల నుంచి సుమారు 25 వేల మంది ప్రజలు, విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. కార్యక్రమం విజయవంతం చేసేలా జిల్లా స్థాయి అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమానికి హాజరయ్యే వారి కోసం 500 బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ నిధి మీనా, మున్సిపల్ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, డిసిపి గౌతమి శాలిని, డిఆర్ఓ లక్ష్మి నరసింహం, ఆర్‌డిఓ చైతన్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

కొండ ప్రాంత ఇళ్లకు పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్ చేయాలి

సిపిఎం విజయవాడ పశ్చిమ నగర 23వ మహాసభ తీర్మానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొండ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారి ఇళ్లకు పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సిపిఎం విజయవాడ పశ్చిమ నగర 23వ మహాసభ తీర్మానించింది. షేక్ రాజా ఆసత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, స్టేడియం నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని, పశ్చిమ ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది. సిపిఎం పశ్చిమ నగర 23వ మహాసభ పాతబస్తీ గొల్లపాలెం గట్టు ప్రాంతంలో మంగళవారం జరిగింది. తొలుత నెహ్రూ బొమ్మ సెంటర్‌లో సిపిఎం పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ పిళ్లా రాంబాబు ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి ప్రదర్శనగా గొల్లపాలెం గట్టు వద్ద ఏర్పాటు చేసిన మహాసభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలపై భారాలు మోపిన అదానీ కంపెనీ ఒప్పందాలను రద్దు చేసి, కరెంట్ చార్జీలు తగ్గించాలని సిహెచ్. బాబురావు డిమాండ్ చేశారు. పశ్చిమ నియోజకవర్గంలోని కొండ ప్రాంతాల్లోని ఇళ్లకు పట్టాలిచ్చి, రిజిస్ట్రేషన్లు చేయాలని డిమాండ్ చేశారు. జక్కంపూడిలో టిడ్కో ఇళ్లకు పేద ప్రజలు అప్పులు చేసి డబ్బులు కడితే ఇంతవరకూ గత వైసిపి ప్రభుత్వంగానీ, ఇప్పుడు కూటమి ప్రభుత్వంగానీ ఇవ్వలేదన్నారు. దుర్గా కోఆపరేటివ్ బ్యాంక్‌ను మూసేయడం బాధాకరమన్నారు. బ్యాంకును మోసగించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎన్నికలలో గెలవటానికి కోట్లు ఖర్చుచేసి ఇప్పుడు అవి వసూలు చేసుకునే పనిలో పడ్డారని విమర్శించారు. బుడమేరు వరద వచ్చి 100

(మిగతా 2లో)



మహాసభ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శన, బహిరంగ సభలో అభివాదం చేస్తున్న సిపిఎం నేతలు బాబూరావు, కృష్ణ, కాశీనాథ్, శ్రీదేవి, సత్యబాబు, ఆదిలక్ష్మి తదితరులు



ప్రజా పోరాటాలకు ఎర్రజెండా అండ

● ఆరు దశాబ్దాల పాటు చల్లపల్లి జమిందారీ వ్యతిరేక భూపోరాటం
● 15 నుంచి 17 వరకు సిపిఎం కృష్ణాజిల్లా మహాసభ

కథనం 5లో

మహిళల భాగస్వామ్యంతోనే సమాజాభివృద్ధి

మానవహక్కుల దినోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ : సమ భాగస్వామ్యంతోనే సమాజాభివద్ధి జరుగుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. మానవహక్కుల దినోత్సవం సందర్భంగా ఎం.బి. విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని ఎంబివికెలో పి.విజయ అధ్యక్షతన 'మానవ హక్కులు మహిళల హక్కులే' అన్న అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఎంబివికె బాధ్యులు కె. స్వరూపరాణి, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ బాధ్యులు ఎ.సంధ్య, ఒ.పావని, (ఎంబివికె), సేఫ్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రత్నకుమారి, సేఫ్ సభ్యులు విజయలక్ష్మి, మహిళా సంఘం నాయకులు లీలా మాట్లాడుతూ.... నాగరిక సమాజానికి పునాది మానవహక్కులేనన్నారు. మహిళల హక్కులు లేకుండా మానవ హక్కులు లేవన్నారు. ఐక్యరాజ్య సమితి 1948 అక్టోబర్ 10 సార్వత్రిక మానవహక్కుల ప్రకటన రూపొందించిందని గుర్తుచేశారు. ప్రజలందరు వారి జాతి, మతం, లింగ బేదం లేకుండా విద్య, రాజకీయ, ఆర్థిక హక్కులను, మనిషి గౌరవంగా బ్రతకటానికి కావల్సిన హక్కులన్నింటిని పొందే హక్కును దీనిలో పొందుపరచిందన్నారు. అయినా జనాభాలో సగభాగం ఉన్న మహిళలు అన్ని విధాలా వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1979 డిసెంబర్లో స్త్రీల పట్ల వివక్షను నిర్మూలించేందుకు జరిగిన సదస్సులో స్త్రీల హక్కులు మానవ హక్కులని పేర్కొందని అన్నారు. స్త్రీ పురుషల మధ్య అసమానత దేశాభివద్ధికి ఆటంకమన్నారు. న్యూడిల్లీ వరల్డ్ ఎకనామిక్ ఫోరం విడుదల చేసిన గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్టు 2024లో భారతదేశం 146 దేశాల్లో 129వ ర్యాంకులో



ఉందన్నారు. సమానత్వం చేరుకోవడానికి 134 సంవత్సరాలు పడుతుందని నివేదిక హైలెట్ చేసిందని తెలిపారు. స్త్రీలు, బాలికల ప్రాథమిక హక్కులు మానవహక్కుల్లో అంతర్భాగమని, వాటిని ప్రభుత్వాలు కచ్చితంగా అమలు చేయాలని కోరారు. సమాజంలోని అన్ని రంగాలలోనూ, అధికారాలలోనూ, నిర్ణాయాత్మక సంస్థలోనూ స్త్రీలు సమ భాగస్వామ్యంతోనే అభివద్ధిని, శాంతిని, సమానత్వాన్ని సాధిస్తుందని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



ఎపి రాష్ట్ర సమాచార కమిషనర్ల పనితీరుకు నిరసనగా ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : ఎపి రాష్ట్ర సమాచార కమిషనర్ల పనితీరుకు నిరసనగా మంగళవారం విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. 'ఫైట్ ఫర్ రైట్స్' ఆధ్వర్యాన జరిగిన ఈ ధర్నాకు అధ్యక్షులు కె.పి.రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి సంఘాల జెఎసి సాకే హరి, యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్రచర్ల హరి, సమాచార హక్కు పరిరక్షణ సమితి నాయకులు సూర్య నారాయణ, పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రాజా, ప్రధాన కార్యదర్శి రవి, శంకర్ రెడ్డి, హేమంత్, జి.నవీన్ కుమార్, వివిధ జిల్లాల ఆర్‌టిఐ కార్యకర్తలు పాల్గొన్నారు. ఫిర్యాదలు, అప్పీళ్లు నిర్ణీత గడువులో విచారణకు స్వీకరించి పూర్తి చేయాలని, సమాచారం ఇవ్వని అధికారులపై చట్ట ప్రకారం రోజుకు రూ.250 అలా రూ.25 వేల వరకు జరిమానా విధించాలని డిమాండ్ చేశారు. అలాగే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, కమిషన్ ఇచ్చే ప్రతి తీర్పు కాపీలను 30 రోజుల్లో దరఖాస్తుదారులకు అందించి వెబ్‌సైట్లో ఉంచాలని, ఆర్‌టిఐ కార్యకర్తలపై అక్రమంగా పెట్టిన తప్పుడు కేసులపై పునర్విచారించి రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, సుప్రీంకోర్టు తీర్పులను అనుసరించి సమాచార కమిషన్ ఇ ఫైలింగ్ విధానం అమలు చేయాలని, అప్పీళ్లు, ఫిర్యాదులను విచారిస్తున్నప్పుడు దరఖాస్తుదారులకు స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

తాడంకిలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి - పమిడిముక్కల : భూమి రిజిస్ట్రేషన్ పట్టాదారు పాస్ పుస్తకాలు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం చేస్తున్నామని మండల తహశీల్దారు నవీన్ కుమార్ అన్నారు మంగళవారం ముక్కల మండలంలోని తాడంకి గ్రామములో రెవెన్యూ సదస్సు జరిగింది. పవన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో తహశీల్దారు నవీన్ మాట్లాడుతూ భూ రిజిస్ట్రేషన్ పట్టాలను, పొలం పట్టాలను 11 రకాల సేవలపై ఫిర్యాదులు అందాయన్నారు. వీటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వీటిని ఆన్లైన్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తాడిగడప మున్సిపాలిటీకి అద్దె భవనం కావాలి

ప్రజాశక్తి - కంకిపాడు : తాడిగడప మున్సిపల్ కార్యాలయానికి అద్దె భవనం కావాలని మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్ పేర్కొన్నారు. తాడిగడప మున్సిపల్ కార్యాలయానికి పదివేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న భవనం అద్దె ప్రాతిపదికన మూడు సంవత్సరాలకు అగ్రిమెంట్‌తో కావాలని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

సాంకేతిక అభివృద్ధికి నూతన ఆవిష్కరణలు దోహదం

పాలిటెక్ ఫెస్ట్‌లో ఎంఎల్‌సి అశోక్ బాబు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నేటి యువతలో ఆలోచన శక్తి ద్వారా రూపొందించిన ఆవిష్కరణలు భవిష్యత్‌లో సాంకేతిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని ఎంఎల్‌సి పి.అశోక్ బాబు అన్నారు. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న రీజనల్ పాలిటెక్ ఫెస్ట్-2024ను ఆయన మంగళవారం సందర్శించి ఆవిష్కరణలను రూపొందించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అశోక్ బాబు మట్లాడుతూ కళాశాల స్థాయిలోనే విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సరికొత్త ఆలోచనలకు కార్యరూపమిచ్చి ప్రాజెక్టులను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయసారథి, సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ యం.మధసుదన్‌రావు వివిధ విభాగాధిపతులు కె.విజయ భాస్కర్, బి.భీమా నాయక్, యం.నాగరాజు, ఎ. శివప్రసాద్, టి.కొండారెడ్డి, బి.శైలజా, బి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పిపిపి పద్ధతిలో అభివృద్ధి చేయనున్న రోడ్ల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం పిపిపి మోడల్లో అభివద్ధి చేయనున్న నగరంలోని 17 ప్రాంతాల్లో ఉన్న రోడ్లను పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్కిల్ 1 పరిధిలోని బిఆర్‌పి రోడ్, నెహ్రూ రోడ్, కేటి రోడ్, కుమ్మరిపాలెం, సితార సెంటర్ నుండి సివిఆర్ ఫ్లైఓవర్, మొత్తం 7.37 కిలోమీటర్ల రోడ్లను, సర్కిల్ 2 పరిధిలోని బిఆర్‌టిఎస్ రోడ్, సాంబమూర్తి రోడ్, జిఎస్ రాజు రోడ్, 7.26 కిలోమీటర్ల రోడ్లను, సర్కిల్ 3 పరిధిలోని హెచ్‌టి లైన్ రోడ్, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్, టిక్కిల్ రోడ్, సిద్ధార్థ స్కూల్ రోడ్, జమ్మి చెట్టు సెంటర్ నుండి సిద్ధార్థ సర్కిల్ వరకు, మదర్ తెరిసా సర్కిల్ నుండి అమ్మ కళ్యాణ మండపం వరకు పివిపి మాల్ రోడ్, రమేష్ హాస్పటల్ 8.37 రోడ్లను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ పద్ధతిపై 23 కిలోమీటర్ల రోడ్లను అభివద్ధి చేయబోతున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఏపీ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ సభ్యులు పాల్గొన్నారు.



సుస్థిర లక్ష్యాలపై శిక్షణ

ప్రజాశక్తి-ఉయ్యూరు: లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (17) సుస్థిర లక్ష్యాలపై మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిధి గ్రామాల సర్పంచ్లు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి అధికారులు శిక్షణ నిర్వహించారు. ఎంపీడీవో జీఎస్వీ శేషగిరిరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, YADAVILLI SRINIVAS (old name) D.No.16-243, Plot No.180, Narayanapuram Colony, Poranki, Penamaluru Mandal, NTR District ,Andhra Pradesh-521137 My Name has been changed to **YADAVILLI SHRINIWAS(New name)** .Hereafter my name is known as **YADAVILLI SHRINIWAS.**

CHANGE OF NAME

I, MITESH (old name) D.No.11-38-28, 1st Floor, Palli Street, One Town, Vijayawada, NTR District ,Andhra Pradesh-520012 My Name has been changed to **MITESH JAIN (New name)** .Hereafter my name is known as **MITESH JAIN.**

IN THE COURT OF 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA

E.P.104/2022 IN O.S.1125/2019

Between:

Katragadda Rajyalakshmi ... Decree Holder

AND

Yadala Kumara Swamy ... Judgment Debtor

To,
Yadala Kumara Swamy, S/o. Seshaiah, R/o. #43-143/1-53, Sri Varalakshmi Nilayam, Church Road, 2nd Cross Line, Paipula Road, Singhnagar, Vijayawada.

Whereas the above Decree Holder has filed petition for execution of the decree in O.S. 1125/2019 for arrest and the same is posted to 30-12-2024 for your appearance. Therefore, you are required to appear before the Hon'ble Court either personally or through an advocate. If you failed to appear before the Hon'ble Court the matter will be decided exparte.

(By order of the Hon'ble Court)

Naqeeb Ahmed, Advocate
Vijayawada - 520002

డాక్యుమెంట్లు పోయినవి

నా క్లయింట్ అయిన మున్నలూరి లక్ష్మణరావు, తండ్రి : మున్నలూరి మాణిక్యాలరావు, వయస్సు 62 సం॥లు, డోర్‌నెం. 10/154-డి-5, శాంతినగర్, గుడివాడ పట్టణం, కృష్ణాజిల్లా వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింటుకు మెదక్ జిల్లా, పటాన్ చెరువు మండలం, అమీన్‌పూర్ నందు సర్వే నెం. 193 మరియు 194లో ప్లాట్ నెం. 145 గల 300 చదరపు గజాల నివేశన స్థలము కలదు. సదరు స్థలము మెదక్ జిల్లా సంగారెడ్డి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 13104/2006 గా నా క్లయింట్ పేర రిజిష్టర్ కాబడినది. మరియు అదే గ్రామంలో 193 మరియు 194 సర్వే నెంబర్లలో ప్లాట్ నెం. 151 మరియు 216 నందు 600 చదరపు గజముల నివేశన స్థలము కలదు. సదరు స్థలము మెదక్ జిల్లా సంగారెడ్డి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 20898/2006 గా నా క్లయింట్‌పేర రిజిస్ట్రేషన్ కాబడినది. సదరు రెండు రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు ది. 07-12-2024వ తేదీన గుడివాడలోని కోగంటి రాజబాపయ్య చౌక్ నందు గల జిరాక్స్ షాపు వద్దకు తీసుకొని రాగా పోయినవి. వారు ఎంత వెదికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌కు తెలియజేయగలరు. సదరు డాక్యుమెంట్‌కు సంబంధించి ఎవరైనా ఎటువంటి సివిల్ మరియు క్రిమినల్ లావాదేవీలు జరిపినా అవి చెల్లనేరవు మరియు నా క్లయింటును బైండు చేయజాలవు.

మానేపల్లి శంకరరావు, అడ్వకేట్
జనార్థనపురం గ్రామం
నందివాడ మండలం, కృష్ణా జిల్లా.
సెల్ నంబర్. 9441833448.

డాక్యుమెంట్లు పోయినవి

నా క్లయింటు అయిన గుంజా నాగేశ్వరరావు గారి భార్య లక్ష్మి, డోర్ నెం. 10/54-డి4-28-ఐ, గుడివాడ, కృష్ణాజిల్లా వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు ది. 2-11-2024వ తేదీ గుడివాడ పట్టణం, రాజేంద్ర నగర్ తన ఇంటి నుండి వెంకటేశ్వర రెస్ట్‌హోమ్ సందులో గల జిరాక్స్‌కు వెళ్ళి అక్కడ నుండి వారి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో తను రంగారెడ్డి జిల్లా మల్కాజ్‌గిరి మున్సిపాలిటీ, ఐ.డి.ఎ. హౌసింగ్ కాంప్లెక్స్, డోర్ నెం. 44-63/4కు సంబంధించి నా క్లయింటు కొనుగోలు చేసిన ఆస్థి యొక్క లింకు డాక్యుమెంటు నెం.1040/1987 ఒరిజినల్ పోయినది. సదరు డాక్యుమెంట్ నెం. 1040/1987 ఎవరికైనా దొరికిన యెడల దానిని ఈ క్రింది చిరునామాకు అంద జేయగలరు. సదరు పై డాక్యుమెంట్‌కు సంబంధించి ఎవరైనా ఎటువంటి సివిల్ మరియు క్రిమినల్ లావాదేవీలు జరిపినా అవి చెల్లనేరవు మరియు నా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు : రంగారెడ్డిజిల్లా, వల్లభ్ నగర్ రిజిస్ట్రార్ వారి యిలాకా, మల్కాజ్‌గిరి మున్సిపాలిటీ, ఐడిఏ హౌసింగ్ కాంప్లెక్స్, డోర్ నెం. 44-63/4, సర్వే నెం. 362, 363, 367/1 నందు 176.65 చ.గ.లలో రెండు అంతస్తుల బిల్డింగ్‌నకు హద్దులు

తూర్పు : ఇంటి నెం.7 పడమర : 10 మీటర్ల రోడ్డు
దక్షిణం : ఇంటి నెం.3 ఉత్తరం : ఇంటి నెం.5

ఇట్లు
ఎస్.శ్యామ్ ప్రసాద్,
అడ్వకేట్,
శిష్టా కాంప్లెక్స్, టైలరింగ్ వీధి,
గుడివాడ. సెల్ : 9968101222

మొదటిపేజీ తరువాయి

కొండ ప్రాంత ఇళ్లకు పట్టాలిచ్చి రిజిస్ట్రేషన్ చేయాలి

రోజులైనా నేటికీ బాధితులకు నష్టపరిహారం అందలేదని విమర్శించారు. మెరుగైన పాలన చేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం... గత ప్రభుత్వ బాటలోనే పయనిస్తోందని విమర్శించారు. ఆఖరికి రోడ్లపై ప్రయాణించడానికి కూడా హైవేలే గాకుండా రాష్ట్ర హైవేల మీద కూడా టోల్‌టాక్స్ విధిస్తామని చెప్పటం సిగ్గు చేటన్నారు. ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా సిపిఎం పోరాడుతోందన్నారు. వించిపేటలో బహిరంగ సభ ముగిసిన అనంతరం నాయకులు, కార్యకర్తలు కొత్తపేటలోని సిపిఎం కార్యాలయం (మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్)కు చేరుకుని మహాసభను కొనసాగించారు. పశ్చిమ సిటీ నాయకులు ఇ.వి.నారాయణ, గాదె ఆదిలక్ష్మి అధ్యక్షతన ప్రారంభమైన మహాసభలో తొలుత సిపిఎం ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం, ముఠా కార్మిక నాయకుడు పి.ఎరకయ్యల చిత్రపటాలకు నేతలు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ మహాసభలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో మత విద్వేషాలు పెంచి పోషిస్తున్నారన్నారు. బుడమేరు వరదలతో చాలామంది ఇబ్బందులు పడితే కూటమి ప్రభుత్వం ఇంతవరకూ నష్టపరిహారం ఇవ్వకపోవటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమాల్లో సిఐపెం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కే.శ్రీదేవి, పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు, నాయకులు కె.సూరిబాబు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

యువతలో నైపుణ్యం మెరుగుదలకు చర్యలు

అన్నారు. ఈ క్రమంలోనే స్కిల్ సెన్సస్‌కు శ్రీకారంచుట్టిందన్నారు. యువతలోని నైపుణ్యాలు ఏంటనేవి నమోదు చేసి.. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, సుస్థిర ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు తగిన నైపుణ్యం పెంపొందిస్తామని తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన అనువర్తనాల నైపుణ్యాలను కూడా పెంపొందించేందుకు కషిచేస్తున్నట్లు వివరించారు. స్వర్ణాంధ్ర @2047పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దష్టిసారించిందన్నారు. అభివద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను ఉన్నత శిఖరాలపై నిలబెట్టాలన్న తపనతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల గతంలో ఎప్పుడూ ఎక్కడాలేని విధంగా ఒకేరోజు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి మేధస్సు మరింత ఇనుమడించేలా, మరింత గుర్తింపు వచ్చేలా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యువత ఓ మంచి లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కషిచేయాలని మంత్రి కొల్లురవీంద్ర సూచించారు. ఈకార్యక్రమంలో ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ (ఇన్‌ఛార్జ్) ఆర్.శ్రీనివాసరావు, రెక్టార్ ఎంవీ బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ కె.శోభన్‌బాబు, కష్ణా తరంగ్ కన్వీనర్ డా. ఎం.కోటేశ్వరరావు, కేబీఎన్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ టి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ డా. జి.కష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మొవ్వ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో

ఇ.పి. నెం. 11/24 ఇన్ ఓ.యస్. నెం. 2/19

బిట్వీన్ :

దాసరి సుజాత .... డిహెచ్‌ఆర్

అండ్

గుమ్మడి వెంకట సుబ్బారావు వగైరా .... జెడిఆర్స్

టు,

జెడిఆర్ నెం.1 : గుమ్మడి వెంకట సుబ్బారావు, తండ్రి : వెంకటేశ్వరరావు, నివాసం: కొడాలి గ్రామం, ఘంటసాల మండలం.

జెడిఆర్ నెం.2 : గుమ్మడి శ్రావణ తులసి, తండ్రి : వెంకట సుబ్బారావు, నివాసం : కొడాలి గ్రామం, ఘంటసాల మండలం.

పై నెంబరు ఇ.పి.లో పై కోర్టు వారి నుండి మీకు ఎన్నిసార్లు ఆర్-54 నోటీసులు పంపించినను మీరు ఉద్దేశ పూర్వకంగా తీసుకొనని కారణం చేత ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని కోర్టువారు ది. 12-12-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఇరువురు ది. 12-12-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

మత్తి వెంకటేశ్వరరావు,
డిహెచ్‌ఆర్ తరఫు న్యాయవాది,
అవనిగడ్డ. సెల్ : 94403 68858



చెరువును పరిశీలిస్తున్న బాలాజీ

పర్యాటక కేంద్రంగా బ్రహ్మయ్య లింగం చెరువు

రాష్ట్ర పర్యాటకాభివృద్ధి మండలి చైర్మన్ బాలాజీ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం చిక్కవరం బ్రహ్మయ్య లింగేశ్వర స్వామి ఆలయం, చెరువు రెవెన్యూ పరిధిలో ఉన్నందున.. సంబంధిత శాఖతో చర్చించి పర్యాటకంగా అభివద్ధి చేయడానికి ముందుకు వెళతామని రాష్ట్ర పర్యాటక అభివద్ధి మండలి చైర్మన్ బాలాజీ వెల్లడించారు. ఆయన మంగళవారం గన్నవరం మండలం చిక్కవరం పరిధిలోని బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ స్థల పురాణం గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నేరేడు మొక్కను నాటారు. గుడి కొండపైన వ్యూ నుంచి బ్రహ్మయ్య లింగం చెరువును పరిశీలించారు. ఈ ప్రాంతం చుట్టూ కొండలు, లోయలతో ప్రకృతి పరవశింప చేస్తున్నదని, పర్యాటక పరంగా చెరువులో బోటింగ్, కొండపై హొటల్ వంటి ఏర్పాటుపై రెవెన్యూ శాఖతో సంప్రదించి డీపీఆర్ చేయిస్తామని అన్నారు. చైర్మన్ వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా, పర్యాటక శాఖ రీజినల్ మేనేజర్ చైతన్య, చిక్కవరం సర్పంచి అన్నే లక్ష్మణరావు, తోటపల్లి సర్పంచి ఆరేపల్లి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సింహాద్రి హర్షవర్ధిని పాల్గొన్నారు.

రేపు కొండలమ్మ దేవస్థానంలో బహిరంగ వేలం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 12వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు టెండర్ కం బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు మంగళవారం తెలిపారు. దేవస్థానంలో తలనీలాలు పోగు చేసుకొనుటకు, స్పాట్ ఫొటోలు సొంత కెమెరాతో తీసుకునే లైసెన్స్ హక్కులకు, నూనె, నెయ్యి డబ్బాలు అమ్ముకునేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఈ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అదానీని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం: అవినీతి అదానీని వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ గన్నవరం నియోజకవర్గ సమితి కార్యదర్శి పెద్దు వాసుదేవరావు డిమాండ్ చేశారు. మంగళవారం గన్నవరం మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ అదాని గ్రూప్ కంపెనీల అవినీతిపై జెపిసి ఏర్పాటు చేయాలని, మణిపూర్ హింసాత్మక పరిస్థితులపై పార్లమెంట్లో చర్చించాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం ఉపసంహరించాలని, అధిక ధరలు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి ,కార్యవర్గ సభ్యులు శనగల సుబ్బారెడ్డి, కట్టవరపు విజయరావు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభల్లో అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు: బజర్లపూడిలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుండి ఎనిమిది అర్జీలు స్వీకరించారు. భూమి సర్వే కోసం 7, పట్టాదారు పాస్ పుస్తకం కోసం ఒక అర్జీ వచ్చినట్లు డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆర్ఎ యతేంద్రియులు, సర్వేయర్ సురేశ్, గ్రామ సర్పంచ్ సూరపనేని శేష వరప్రసాద్ పాల్గొన్నారు. **తోట్లవల్లూరు:** మండలంలోని కుమ్మమూరు గ్రామంలో సర్పంచ్ బొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. జిల్లా స్థాయి డెవలప్మెంట్ ఆఫీసర్ రాజేష్, తహసిల్దార్ కుసుమకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. వీఆర్వో బసవరావు,





బాలకోటయ్య, కార్యదర్శి వీరబాబు తదితరులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. **గూడూరు:** గూడూరు మండలం గూడూరు గ్రామంలో తహసీల్దార్ డి రాజ్యలక్ష్మి అధ్యక్షతన మంగళవారం రెవెన్యూ సదస్సు జరిగింది. సమావేశంలో గూడూరు మండల టిడిపి అధ్యక్షులు పోతన స్వామి పాల్గొని మాట్లాడుతూ రైతులందరూ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెప్షల్ ఆఫీసర్ బాషా, కూటమి నాయకులు పోతన రామోజీ, ఎన్ఎ బేగ్, తోట వేణు, ఆర్ఐ రాధ, విఆర్ఓ కరీముల్లా, శ్రీకాంత్, కాకులేశ్వరరావు, అంజిబాబు, కోడె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'మద్దతు ధరలు ప్రచారానికే పరిమితం'

ప్రజాశక్తి-మోపిదేవి: ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని నాయకులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్, కూటమి నాయకులు పదేపదే మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామనడంలో వాస్తవం లేదన్నారు. మండలంలో వరి కోత మిషన్ ద్వారా నూర్పుళ్లు జరుగుతున్నాయని, రోజుల తరబడి రైతులు ధాన్యాన్ని పట్టాలపై ఆరబెట్టి అమ్మకాలు చేస్తున్నారని చెప్పారు. కనీసం నాలుగు రోజులు ఆరబెట్టినా తేమ శాతంలో తగిన మార్పు కనిపించట్లేదని తెలిపారు. తేమ శాతం ఎక్కువగా ఉంటుందని మిల్లర్లు తెలపడంతో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర కోల్పోవడంతో నష్టపోతున్నారని తెలిపారు. ఆర్ఎస్కెలో తీసిన తేమ శాతాన్ని మిల్లర్లు ఎక్కడా కూడా పరిగణనలోకి తీసుకోవటం లేదని,



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ఎస్కేలు ఎవరికి ఉపయోగపడుతున్నాయో ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరారు. రైతులు నష్టపోకుండా మిల్లర్లతో మాట్లాడి ప్రభుత్వ అధికారులు రైతులకు మద్దతు ధర వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బండి ఆదిశేషు, రాజశేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు

ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రధాన రహదారి ఇరువైపులా ప్రధాన సెంటర్ నుండి కాలేజీ రోడ్డు సెంటర్ వరకు ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని షాపులు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అలాగే కొంతమంది ఇంటి



యజమానులు ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూములను వ్యాపారస్తులకు లీజుకు ఇస్తున్నారు. లీజుకు తీసుకున్న వ్యాపారులు రోడ్డు మార్జిన్ వరకు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. రోజురోజుకు ఈ ఆక్రమణలు పెరుగుతూనే ఉన్నాయి. దీని కారణంగా ఆ రహదారిలో నిత్యం వందలాదిమంది వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు వివిధ వాహనాలపై ప్రయాణిస్తారు. రహదారి మార్జిన్ దాటి ముందుకు వ్యాపారాలు ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. సొంత వ్యాపారస్తుల ప్రక్కన లీజుకు తీసుకుని కొంతమంది వ్యాపారులు రోడ్డు మార్జిన్ వరకు వ్యాపారాలు ఏర్పాటు చేయడంతో సొంత భవన వ్యాపారస్తులు తమ షాపులు కనిపించక పోవడంతో వ్యాపారాలు నష్టాల భారిన పడుతున్నట్లు చెప్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు



రోడ్డుపై అనధికారికంగా వెలసిన దుకాణాలు

తీసుకోవాలని గ్రామస్తులు, సొంత భవనం షాపుల వ్యాపారస్తులు కోరుతున్నారు. దీనిపై గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో విజయసారధిని వివరణ కోరగా రోడ్డుకు ఇరువైపుల సర్వే చేయించి ఆక్రమణలకు గురైన షాపులను తొలగించి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనిపై గ్రామ కార్యదర్శి ఏజెఎల్ నరసింహారావుకు చర్యలు చేపట్టమని ఆదేశాలు జారీ చేసినట్లు స్పెషల్ ఆఫీసర్ తెలిపారు.



పెరటి తోటల పెంపకం పరిశీలన

ప్రజాశక్తి-మోపిదేవి: ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు అలాగే సాయంత్రం వేళల్లో సాగు చేయడంపై అవగాహన కలిగి ఉండడం కుటుంబానికి వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు మంగళవారం ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం బందం మోపిదేవి మండలంలోని మోపిదేవి రావి వారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెరటి తోటల పెంపకాన్ని పరిశీలించారు క్షేత్ర సందర్శనలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల ప్రోగ్రాం కోఆర్డినేటర్, డా.డి.సుధారాణి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలోని పెరటి తోటల పెంపకం చేపట్టి, విద్యార్థిని విధ్యార్దులకు పెరటి తోటల పెంపకంపై అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు తమ గృహాల్లో పెరటితోటల పెంపకం చేపట్టి తాము పండించే కూరగాయలనే ఆహారంలో భాగంగా చేసుకుంటారని వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి.కష్ణవేణి మాట్లాడుతూ పెరటితోటల వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను, వాటిని లభించే పోషకవిలువలను వివిద కాలల్లో లభించే ఆకుకూరలు, కూరగాయలను తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.వి.ముంజువాణి, డా.కె.రేవతి, డా.యం.వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

408 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-ఉయ్యూరు: కంకిపాడు సమీపాన సోమవారం సాయంత్రం కారులో మద్యం తరలిస్తున్న ఇద్దరి వద్ద నుండి 408 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు పరచుకుని ఎక్సైజ్ సిఐ శేషగిరిరావు తెలిపారు. కారులో మద్యం సీసాలు ఉన్నట్టు సమాచారం మేరకు కారులో ఉన్న కాకి విద్యాసాగర్, కుంబం సురేశ్ అరెస్టు చేసి విచారించగా కంకిపాడులో ఎస్ వైన్స్ షాపు నుండి తీసుకువస్తున్నామని, దీంతో మరోవ్యక్తి జంగాల శ్రీనివాస్‌కు కూడా సంబంధం ఉన్నట్టు చెప్పడంతో అతనితో కలిపి ముగ్గురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

పిన్నమనేని బాబ్జీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ: అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ టిడిపి నాయకుడు పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి) పుట్టినరోజు వేడుకలు మంగళవారం అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక భాస్కర్ థియేటర్‌లో పిన్నమనేని బాబ్జీ పుట్టినరోజు వేడుకల సందర్భంగా అభిమానులు



ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఆయన కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో పలువురు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోకరకొండ బలరామ్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు పండ్రాజు సాంబశివరావు, పాలడుగు ధర్మపాల్, కంచర్ల సుధాకర్, సయ్యద్ జబీన్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల బలోపేతానికి చర్యలు

ప్రజాశక్తి-చల్లపల్లి: స్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వం కషి చేస్తోందని చల్లపల్లి ఎంపీడీఓ డాక్టర్ అనగాని వెంకటరమణ అన్నారు. మంగళవారం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యక్రమం కింద



సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు శిక్షణ సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి సదస్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పైడిపాముల కృష్ణకుమారి, డొక్కు నాగేశ్వరరావు, పంచాయతీ ఈఓలు పీవీ మాధవేంద్రరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుత్ సర్వీసుల తనిఖీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండల పరిధిలోని చిల్లకల్లు సెక్షన్ పరిధిలో విద్యుత్ సర్వీసులను తనిఖీ చేశారు. మంగళవారం విద్యుత్ శాఖ విజయవాడ రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.వసంత, టైగర్ నాగేశ్వర రావు, విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. విద్యుత్ శాఖ సిబ్బంది 47 బృందాలుగా ఏర్పడి చిల్లకల్లు సెక్షన్ పరిధిలో గల 20 గ్రామాల్లోని 3,297 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేశారు. 9 మంది మీటర్ లేకుండా అక్రమ విద్యుత్ వాడకందారులు, 362 సర్వీసులకు అదనపు విద్యుత్ వాడకం దారులను గుర్తించి రూ.11,23,350 అపరాధ రుసుం విధించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె.శ్రీని వాసరావు, వై.కొండలరావు, ఐ.సుధాకర్, అకౌంట్స్ అధికారి కె.రవి కుమార్, ఎఇ రమేష్ బాబు, డివిజన్ ఎఇలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితునికి జైలు

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలోని, మాచవరం పోలీసు స్టేషన్‌లో నమోదైన పోక్సో చట్టం కేసులో నిందితుడైన పోతిన నాని ఎ.మహేంద్ర (21సంవత్సరాలు)కు కఠిన కారాగార శిక్ష, జరిమానా విధించారు. మహేంద్రపై నేరం రుజువైనందున మంగళవారం విజయవాడ పోక్సో కోర్ట్ జడ్జ్ వి.భవాని నిందితునికి 10 సంవత్సరాల కఠినకారాగార శిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మొగల్రాజపురంలో ఫిర్యాది తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నట్లు, ఫిర్యాది కుమారుడికి ఇద్దరు కుమార్తెలు. వారిలో పెద్ద కుమార్తె (17 సం) ఒక ప్రవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు, ఈ క్రమంలో ఫిర్యాది కుమార్తె వారి ఇంటి సమీపంలో ఉండే నాని అనే అతనితో సన్నిహితంగా ఉంటున్నట్లు తెలిసి ఇంట్లో ఉంచారు. ఈ క్రమంలో 2015 అక్టోబర్ 19న రోడ్డు మీదకు వెళ్లిన కుమార్తె ఇంటికి రాలేదని చుట్టుపక్కల వెతకాగా లేదని తెలిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదుపై మాచవరం పోలీస్ వారు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు అనంతరం సదరు బాలికను గుర్తించి విచారించగా నాని ఆ బాలికను బందరు బీచ్‌కి, తర్వాత హైదరాబాద్‌కి తీసుకెళ్లి మాయమాటలతో లొంగదీసుకున్నాడు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వి.కృష్ణవేణి, సిఎంఎస్ ఇన్‌స్పెక్టర్ పి.జగదీశ్వరరావు, అప్పటి మాచవరం ఇన్‌స్పెక్టర్ కె.ఉమా మహేశ్వరరావు, సి. ఎం.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 10 మంది సాక్షులను విచారించారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

ప్రజాశక్తి - వత్సవాయి : ఇంట్లో ఉంచిన రూ.36 లక్షలు చోరీకి గురైన సంఘటన మండలంలో మంగళవారం జరిగింది. పోలీసుల సమాచారం మేరకు డబ్బాకు పల్లి గ్రామానికి చెందిన షేక్ మౌలా వత్సవాయిలో ఆటో మెకానిక్ అతనికి సొంత షెడ్డు ఉంది. 25 ఏళ్లుగా మెకానిక్ వృత్తితో పాటు ఆటోలు కొనుగోలు చేస్తుంటాడు. మౌలా షెడ్డు దగ్గర ఉండగా భార్య కుమార్తెతో కలిసి జగ్గయ్యపేట వెళ్లింది. మౌలా షెడ్డులో పనులు ముగించుకొని ఇంటికి వెళ్లేసరికి తాళం పగలగొట్టి ఉండటాన్ని చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి పరిశీలించగా బీరువాలో పెట్టిన రూ.36 లక్షలు చోరీకి గురయ్యాయి. జనవరిలో తన కుమార్తె వివాహం కోసం దాచిన సొమ్మును బ్యాంకు నుంచి తెచ్చి ఇంట్లో ఉంచినట్లు మౌలా తెలిపాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - తిరువూరు : కాపు సారా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ వి.కృష్ణవేణి తెలిపారు. తిరువూరు మండలం కాకర్ల గ్రామంలో 35 లీటర్ల నాటు సారాయితో బజాజ్ సిటి 100 బైక్‌పై వెళుతున్న విస్సన్నపేట మండలం, వేమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాణావత్ వినోద్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని బైక్‌ను, సారాను సీజ్ చేసినట్లు చెప్పారు.

సారా నివారణపై అవగాహన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మైలవరం పరిధిలో కూనపరాజు పర్వ గ్రామంలో ఉత్తర, దక్షిణ ఎస్‌సి వాడల్లో పాత సారా ముద్దాయిల గురించి విచారించారు. అనంతరం ఆ సెంటర్‌లో సారా దుష్ఫలితాలపై అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాయుడు, పంచాయతీ మెంబెర్ సతీష్ ప్రాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మానవులకు సేవ చేయటమే క్రీస్తు సందేశమని రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్ చైర్మన్ శావల దేవదత్తు అన్నారు. పాస్టర్స్ ఫెలోషిప్ తేళ్ల పుష్పరాజ్, అర్.వంశీ, మామిడి రామకృష్ణ, మున్నియ్య తదితరులు పాల్గొన్నారు.

దళారులదే పెత్తనం

మొక్కుబడిగా సిసిఐ కేంద్రాలు


ఆరబోసిన పత్తి

ప్రజాశక్తి - నందిగామ : తెల్ల బంగారంగా పిలిచే పత్తి కొనుగోళ్ల కోసం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలలో ఏర్పాటు చేసిన సిసిఐ కేంద్రాలు దళారులకు వరం కాగా పత్తి రైతులకు శాపంగా మారింది. ప్రజాప్రతినిధులు అట్టహాసంగా ప్రారంభించిన రైతులకు కనీస గిట్టుబాటు ధర దక్కటం లేదు. సిసిఐ మద్దతు ధర క్వింటా రూ.7,521లు కాగా, రైతుకు ఏడువేలకు మించి కొనటం లేదు. దళారులకు రూ.7,500 ధర ఇస్తున్నారు. క్వింటాకు 500కి పైగా దర తేడా వస్తుంది. గ్రామాలలో పత్తి కొనుగోలు చేసే దళారులకు మార్కెట్ కమిటీ సిబ్బంది, సి సిఐ బయ్యర్లు మధ్య వున్న అనుబంధంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. తూకాలలో మోసం జరుగుతుంది. గ్రామాలలో పత్తి కొనుగోళ్ళ చేసే దళారులు ఎలక్ట్రానిక్ కాటాల ద్వారా రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు. క్వింటా కు మూడు నాలుగు కిలోల కాటా తగ్గించి పత్తి కొనుగోలు చేసి రైతులను అన్యాయంగా దోచుకుంటున్నారు. రైతులు అప్రమత్తమై దళారులను అడ్డుకుంటే వారంతా సిండికేటైగా ఏర్పడి పత్తి కొనుగోలు ఆపి వేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నందిగామ సబ్ డివిజన్ పరిదిలో 30 వేల యకరాలలో ఈ ఏడాది పత్తి సాగింది. పత్తి సాగు ఆరంభం నుండి అతివష్టి వరదలు వల్ల రైతులకు పెట్టుబడులు అధికమై తీవ్ర నష్ట జరిగింది. యకరానికి పది క్వింటాళ్ల దిగుబడి రాకపోగా దరలు ఆరు నుండి ఏడు వేల మధ్య వుండటంతో రైతులు అప్పులు ఊబిలో కూరుకు పోతున్నారు. పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటా కు కనీసం పది వేల రూపాయలు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఏడాది దిగుబడులు తగిన కూడా దరలు పెరగకపోవడం చూస్తే మార్కెట్ లో వ్యాపారులు బలం ముందు రైతు నిలబడ లేని దుస్థితి నెలకొంది. పాలకులు, అధికారులు స్పందించి మద్దతు ధర పెంచాలని రైతులు డిమాండ్ చేశారు. మార్కెట్ కమిటీ ల వద్దకు రైతులు తీసుకువచ్చిన పత్తి సి సిఐ సిసిఐ కేంద్రాలు వద్ద పత్తి కొనుగోలు చేయాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కేంద్రాల ప్రారంభ సమయంలో చెబుతున్నారు.

క్వింటాకు కనీస మద్దతు ధర రూ.10 వేలు ఇవ్వాలి : కరి వెంకటేశ్వరరావు

పత్తి పంటకు కనీస గిట్టుబాటు దర రూ. పది వేల రూపాయిలు ఇవ్వాలని రైతు సంఘం నాయకులు కరి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సి సిఐ పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీసుకు వచ్చిన పత్తి తేమ శాతం సంబంధం లేకుండా కొనుగోలు చేయాలి. దళారులను నియంత్రించాలి.


మాజీ ఎంఎల్ఎ జలీల్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - భవానీపురం : ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం శరవేగంగా అభివద్ధి చెందుతోందని మాజీ ఎంఎల్ఎ జలీల్ ఖాన్ కొనియాడారు. మంగళవారం బైపాస్ రోడ్డులోని వి.ఎం.రంగా జంక్షన్ (సితార) వద్ద టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ ఆధ్వర్యంలో జలీల్ ఖాన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును జలీల్ ఖాన్ కట్‌చేసి అభిమానులతో, పార్టీ నాయకులతో తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జలీల్ ఖాన్ మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తున్నానని చెప్పారు. టిడిపి 45వ డివిజన్ నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ తమకు ఇచ్చిన తోడ్పాటు వలనే 45వ డివిజన్లో తన కుమార్తె మాధురి లావణ్య కార్పొరేటర్‌గా గెలిచినట్లు గుర్తు చేసుకున్నారు. కార్పొరేటర్లు మహదేవ్ అప్పాజీ, మరుపిళ్ల రాజేష్, కూటమి నాయకులు మైలవరపు దుర్గారావు, అత్తలూరి పెద్దబాబు, రెడ్డిపల్లి రాజు, పల్లంటి గంగాధర్, బోనం వెంకటయ్య, శరత్ పాల్గొన్నారు.


జలీల్‌ఖాన్‌ను భారీ పూలమాలతో సత్కరిస్తున్న దృశ్యం

పాఠశాలకు దాతల సహకారం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైకిల్ షెడ్ దాతలు విరాళం కొనసాగుతోంది. ప్రముఖ న్యాయవాది మాజీ ఎఎంసి చైర్మన్ కంచర్ల ముత్య ప్రసాద్ నిర్మాణంలో ఉన్న సైకిల్ షెడ్‌కు రూ.10 వేలు, పట్టణానికి చెందిన బత్తుల ఆంజనేయులు రూ.7,500, 15వ వార్డు కౌన్సిలర్ రూ.5వేలు ఇచ్చినట్లు పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కె.శంకరరావు తెలిపారు. సౌత్ ఆఫ్రికాలో ఉంటున్న తిరువూరుకు చెందిన యంద్రాతి రాజేష్ తన తండ్రి యంద్రాతి నరసింహారావు జ్ఞాపకార్థంగా రూ.50 వేలు విరాళంగా ఇచ్చినట్లు అయన చెప్పారు. సైకిల్ షెడ్ నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన దాతలను ప్రధానోపాధ్యాయులు కె.శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.


విరాళమిస్తున్న దాతలు

23న కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : భవన, ఇతర నిర్మాణ కార్మికులకు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని 23న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు పుట్టెపు అప్పారావు, పిల్లి నరసింహారావు పిలుపునిచ్చారు. సంక్షేమబోర్డు పథకాలను పునరుద్ధరించాలని, మెమో నెం:1214ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ విజయవాడలోని బాలోత్సవ భవనంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వం నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు నుండి అమలు జరుగుతున్న పథకాలను ఆపివేస్తూ 2019లో మెమో నెం:1214ను విడుదల చేసింది. 2009 నుండి బోర్డు ద్వారా వస్తున్న పథకాలన్నీ ఆగిపోయాయన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశరరావు, జిల్లా కోశాధికారి బి.బెనర్జీ, నాయకులు వి.బి.రాజు, యం.బాబూరావు, డి.అర్జునరావు పాల్గొన్నారు.

'హరివిల్లు' నూతన ప్రాజెక్టు 'ఫార్చ్యూన్ గ్రీన్ విస్తారా'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యున్నత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ గత ఐదు వసంతాలుగా 14 ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసినట్లు, కస్టమర్ల మన్ననలను గెలుచుకొని విజయవాడ రియల్ ఎస్టేట్‌లో అగ్రగామి సంస్థగా కొనసాగుతున్నట్లు హరివిల్లు సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వేములపల్లి లక్ష్మణ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తి తో మాట్లాడుతూ హరివిల్లు ఇప్పుడు 50 ఎకరాలలో ప్రతిష్టాత్మకమైన మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌ను నేషనల్ హైవేను ఆనుకొని ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో బందర్ రోడ్డు గండిగుంటలో ప్రారంభించినట్లు తెలిపారు. గవర్నమెంట్ అప్రూవల్‌తో మెగా ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీగా "ఫార్చ్యూన్ గ్రీన్ విస్తారా" అనే మెగా వెంచర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని సౌకర్యాలు ఉండేలా, తీర్చిదిద్దినట్లు తెలిపారు. పూర్తి రక్షణ, మంచినీటి సౌకర్యంతో పాటు, అన్ని సదుపాయాలు ఉన్నాయన్నారు.



కొనకళ్లను కలిసిన సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : ఎపిఎస్ఆర్‌టిసి చైర్మన్‌గా నియమితులైన కొనకళ్ళ నారాయణరావును, ఎపి గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన వీరంకి వెంకట గురుమూర్తిని ఆంధ్రప్రదేశ్ విప్, నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం విజయవాడ కార్యాలయంలో కొనకళ్ళ నారాయణరావు, గురుమూర్తిలను కలిసి సత్కరించారు.

ఫర్ బ్యూటిఫుల్ బిగినింగ్స్ ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టాటా ఉత్పత్తి తనైరా తాజా ప్రచారం, 'ఫర్ బ్యూటిఫుల్ బిగినింగ్స్' పేరుతో నూతన ప్రచారాన్ని ప్రారంభించినట్లు సంస్థ మేనేజర్ కుమార్ రాజా తెలిపారు. నగరంలోని తనైరా షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు . మృణాల్ ఠాకూర్‌ను కలిగి ఉన్న ఈ ప్రచారం, అనేకమైన జ్ఞాపకాల ప్రతిధ్వనులతో పాటుగా తన చిన్ననాటి ఇంటి గడపదాటిన వధువు కథను చెబుతుందని తెలిపారు. తనైరా ఉత్పత్తులను మన ప్రాంతంతో పాటు వివిధ రాష్ట్రాలలోనూ మంచి ఆదరణ ఉందని అన్నారు.

10 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో వివిధ ప్రదేశాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 10 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత 6వ అడిషనల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి లెనిన్ బాబు ముగ్గురుకి ఒక్కొక్కరికీ రూ.15వేలు చొప్పున, ఏడుగురికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం 10 మందికి జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని సిపి తెలిపారు.

ప్రజా పోరాటాలకు ఎర్రజెండా అండ

- ఆరు దశాబ్దాల పాటు చల్లపల్లి జమిందారీ వ్యతిరేక భూపోరాటం
- 15 నుంచి 17 వరకు సిపిఎం కృష్ణాజిల్లా మహాసభ



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ఈ నెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మూడు రోజుల పాటు సిపిఎం కృష్ణాజిల్లా మహాసభ జరగనుంది. ఈ మహాసభలకు ఎర్రజెండా పోరాటాలకు పేరెన్నికగన్న చల్లపల్లి వేదికగా మారనుంది. ఈ సందర్భంగా చల్లపల్లి జమిందారీ విధానం రద్దు, దున్నేవానికే భూమి కోసం కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వంలో కష్టజీవులు ఆరు దశాబ్దాల పాటు సాగించిన అవిశ్రాంత పోరాటాలను, ఈ పోరాట ఫలితాలను తెలుసుకుందాం.

జమిందారీ పీడనపై తిరుగుబాటు

200 సంవత్సరాలకు పూర్వం దివి తాలూకాలోని 60 గ్రామాలలో శిస్తు వసూళ్ళ బాధ్యతను మొదటి నిజాం నవాబు, తర్వాత బ్రిటీష్ వాళ్ళు దేవరకోట ఎస్టేట్ పేరుతో వున్న చల్లపల్లి జమీందారుకు అప్పగించారు. ప్రకృతి వైపరీత్యాల్లో పండినా పండకపోయినా జమీందారు రైతులు నుంచి శిస్తు వసూలు చేశారు. శిస్తు చెల్లించని రైతులకు జమీందారులు కఠినమైన శిక్షలు విధించడంతోపాటు వారి నుంచి జమీందారు పెద్ద మొత్తంలో భూములు గుంజుకున్నారు. తన ఎస్టేట్ పరిధిలో వున్న గ్రామాలలో డొంకలు, గో భూములు, వనం తోటలు, చెరువు లోతట్టులు మొదలగు ప్రజోపయోగకరమైన సాముదాయక భూములను గ్రామ కరణాల చేత సొంత కమతాల కింద నమోదు చేయించుకున్నారు. 17,354 ఎకరాలు సొంత కమతాలుగా మార్చుకున్నారు. ఈ జమీందారీ అకృత్యాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడ్డారు.

భూ పోరాటాల వెల్లువ



జమీందారీ విధానానికి వ్యతిరేకంగా 1920లో పెద్దకళ్ళేపల్లిలో రైతు సంఘం కృష్ణా మండలం 21వ సమావేశం జరిగింది. 1937-38 ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం ఆధ్వర్యంలో రైతుసంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్స్ కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి, చలసాని వాసుదేవరావు నాయకత్వంలో ఇచ్ఛాపురం నుండి మద్రాసు వరకూ సాగిన 'రైతు రక్షణ యాత్ర' జమీందారీ వ్యతిరేక పోరాటాలకు ఊపునిచ్చింది. 1942లో మంగళాపురంలో బంజరు భూములు సాగు చేసుకుంటున్న ముదిరాజ్ రైతుల నుంచి లాక్కోవడానికి ప్రయత్నిస్తే దానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసి నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా లాఠీఛార్జి చేయించడమే గాక ప్రజలను, నాయకులను సైతం గుర్రాలతో తొక్కించారు. అక్రమ కేసులు బనాయించి కోర్టుల చుట్టూ తిప్పారు. వీరికి ఆరు మాసాలపాటు శిక్షలు పడ్డాయి. 1946లో చల్లపల్లి ఎస్టేట్ గ్రామాలన్నింటా భూములను ఆక్రమించి గట్లు పెట్టారు. ఇదే 'గట్ల ఉద్యమం'గా పేరుగాంచింది. ఈ పోరాటాలకి కామ్రేడ్స్ చల్లపల్లి నారాయణరావు, చలసాని జగన్నాథరావు, చంద్ర రాజేశ్వరరావు, గుంటూరు బాపనయ్య, సనకా బుచ్చికోటయ్య, మాలెంపాటి బాలభాస్కరరావు తదితరులు నాయకత్వం వహించారు. 1947 జనవరిలో కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రివెన్టివ్ డిటెన్షన్ ఆర్డినెన్స్‌ను తీసుకు వచ్చి రైతు సంఘ కార్యకర్తలను, రైతులను తదితరులను అరెస్టుచేసి రాయవెల్లూరు జైలుకు పంపారు. జమీందారీ గూండాలు కుమ్మక్కై రైతులపై యథేచ్ఛగా దౌర్జన్యం సాగించారు. లంక గ్రామాలన్నింటా రైతులపై అనేక అక్రమ కేసులు బనాయించారు. ఈ నిర్బంధాలకు పరాకాష్టగా గాజుల్లంకలో రెల్లుగడ్డి కోసుకుంటున్న నిరాయుధురాలైన పేద రైతులు బావి రెడ్డి వియ్యమ్మ, సనకా సుబ్బారావు, మత్తి సుబ్బారావు, తాడిశెట్టి వెంకటేశ్వర్లులను 1947 ఏప్రిల్ 10న పోలీసులు కాల్చి చంపారు. ఆ కాలంలోనే కాంగ్రెస్ పాలకులు చల్లపల్లి జమీందారుకు అండగా వుండి దివి తాలూకాలో కామ్రేడ్స్ చల్లపల్లి నారాయణరావు, చలసాని జగన్నాథరావు, బావిరెడ్డి వియ్యమ్మ తదితర 36 మందిని కాల్చి చంపారు. మరో ఆరుగురిని జమీందారీ గూండాలు బలిగొన్నారు. ఈ పోరాటంలో 42మంది వీరులు రక్తం చిందించారు. దివి ప్రజల వీరోచిత పోరాటాల్లో అమరవీరుల స్మృతికి చిహ్నంగా 1966లో చల్లపల్లి అమర్ నగర్ నిర్మించారు.

భూములు పంపిణీ

రైతాంగ పోరాటాల దాటికి తప్పనిసరియై 1949 సెప్టెంబర్ 11న అప్పటి ప్రభుత్వం జమీందారీ రద్దు చట్టం తెచ్చింది. స్వాతంత్ర్యం రాకపూర్వం జమీందారీ విధానానికి వ్యతిరేక తీర్మానాలు చేసిన కాంగ్రెస్ అనంతరం కమ్యూనిస్టులను ఓడించడానికి ఆ జమీందారులకే పదవులు ఇచ్చింది. జమీందారీ భూముల పంపిణీకి అనేక ఆటంకాలు కల్పించింది. మిగుల భూములపై కమ్యూనిస్టు పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు న్యాయస్థానాల్లోనూ, వెలుపలా అనేక పోరాటాలు నిర్వహించాయి. ఫలితంగా 1985లో చల్లపల్లి, మోపిదేవి మండలాల్లోని 13 గ్రామాల్లోని 2,130 ఎకరాలను 10 వేల మందికి అప్పటి ప్రభుత్వం పంపిణీ చేసింది. తర్వాతకాలంలో పోగోలు నందనం తోట 50 ఎకరాలు, పురిటిగడ్డ 35 ఎకరాలు, యార్లగడ్డ 85 ఎకరాలపైనా, భోగిరెడ్డిపల్లిలోని 293 ఎకరాలు, చల్లపల్లిలో 227 ఎకరాలు, జమీందారు వారసుల పేరుతో భూముల పంపిణీ కాకుండా కోర్టు స్టే తెచ్చారు. భోగిరెడ్డిపల్లి మినహా మిగతా గ్రామాల భూములపై కోర్టు లిటిగేషన్లు తొలగించబడి తర్వాత పంపిణీ జరిగింది. ఈ ప్రాంత రాజకీయ రంగంపైన దీని ప్రభావం పడింది. నిడుమోలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి భూపోరాట యోధుడు గుంటూరు బాపనయ్య ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత నాలుగు పర్యాయాలు నియోజకవర్గం నుంచి సిపిఎం అభ్యర్థి ఎన్నికయ్యారు.

చల్లపల్లి ఇళ్ల స్థలాల పంపిణీ పోరాటం

1995-1996 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, చల్లపల్లి మిగులు భూముల ఇళ్లస్థలాల పంపిణీ పోరాట కమిటీల ఆధ్వర్యంలో పోరాటం జరిగింది. 2,500 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ అయ్యాయి. ఈ కాలనీకి జమీందారీ వ్యతిరేక పోరాటంలో అమరుడైన చల్లపల్లి నారాయణరావు నగర్‌గా నామకరణం చేశారు.

వైద్య శాఖలో ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వారి ఆదేశానుసారం 3 కేటగిరీలకు సంబంధించి (నేషనల్ హెల్త్ మిషన్), ఖాళీలు భర్తీ భాగంగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి గీతా బాయి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2కు 4 పోస్టులు, ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్లి 8 పోస్టులు, సానిటరీ అటెండర్ కం వాచ్ మాన్ 10 పోస్టులు మొత్తం 22 పోస్టులకు సంబంధించిన ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నోటిఫికేషన్, దరఖాస్తు ఫారంను కృష్ణ డాట్ ఎన్ఐసి డాట్ ఇన్‌లో ఉంచడం జరిగిందని, పూర్తిచేసిన దరఖాస్తును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం మచిలీపట్నంలో 16 తేదీలోపు అందజేయాలని తెలిపారు.

హెల్త్ వెల్‌నెస్ సెంటర్ల పరిశీలన

ప్రజాశక్తి-కంకిపాడు: కడవకొల్లు, కాటూరు-2 హెల్త్ వెల్నెస్ సెంటర్లను జిల్లా వైద్య అధికారి జి. గీతాబాయి మంగళవారం పరిశీలించారు. పాఠశాలల్లో ఆరోగ్యకార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వైద్యపరీక్షలపై ఆరాతీశారు. అనంతరం హెల్త్ వెల్నెస్ సెంటర్ తనిఖీచేసి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధిచి సర్వేలు ఎలా జరుగుతున్నా యో సిబ్బందిని విచారించారు. పీహెచ్సీలో రికార్డులు, సిబ్బంది హాజరుపట్టీలు తనిఖీ చేశారు. ఆర్బీఎస్కే ప్రోగ్రామ్ ఆఫీసర్ హిమబిందు, కిరణ్, పీహెచ్సీ డాక్టర్ ఎస్.శివ రామకష్ణారావు, హిమబిందు. నాగార్జున బాబూరావు పాల్గొన్నారు.



కరాటేలో వండర్ కిడ్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ: ఇటీవల గుంటూరులో శిటో ర్యూకాయ్ ఇంటర్నేషనల్ కరాటే డో అకాడమి సంస్థ నిర్వహించిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో వండర్ కిడ్స్ ఇంగ్లీషుమీడియం స్కూల్ విద్యార్థులు అద్భుత విజయాలను సొంతం చేసుకున్నట్లు వండర్ కిడ్స్ ఇఎమ్ స్కూల్ కరస్పాండెంట్, సెక్రటరీ వై.విష్ణుచైతన్య, ప్రిన్సిపల్ వై.ఎన్‌వి కృష్ణకుమారి, పి.చంద్రశేఖర్, ఇన్‌చార్జి స్వప్న, శ్రీనివాసరావులు తెలిపారు. మంగళవారం కరాటే పోటీలలో మిషా స్వర్ణపతకం, ప్రియంశ్‌జైన్ కాంస్య, చోష్య కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా వై విష్ణుచైతన్య మాట్లాడుతూ మా విద్యార్థులు స్కూల్ ప్రతిష్టను మరింత పెంచుత్ను కరాటే పోటీలలో జాతీయస్థాయి అవార్డులు సాధించడం అభినందనీయమన్నారు.

నెలనెలా జీతాలందక కార్మికుల అవస్థలు

ప్రజాశక్తి-గన్నవరం: గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు ఆకలి కేకలు తప్పడం లేదు. మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో అప్పులతో కాలం గడుపుతున్నారు. ప్రభుత్వాలు మారినా తమకు కష్టాలు తప్పడం లేదని అంటున్నారు. నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో చిల్లర దుకాణాల్లో అప్పులు పెరిగిపోయి వాటిని తీర్చడానికి నూటికి ఐదు రూపాయల కు అప్పులు చేస్తున్నారు. ఎప్పటికైనా ప్రభుత్వం కనికరించి కార్మికులను పర్మినెంట్ చేయకపోతుందా అన్న ఆశతో ముందుకు సాగుతున్నారు. గన్నవరం మండలంలో 21 పంచాయతీలు న్నాయి. వాటిలో పారిశుధ్య, నీటి సరఫరా, కరెంట్ రిపేర్లకు మొత్తం 200 మంది పనులు చేస్తున్నారు. కాంట్రాక్టు పద్ధతిలో నెలకు రూ.6 వేలు వేతనం ఇచ్చేలా ఒప్పందం కుదుర్చారు. నెల వారిగా వేతనాల బిల్లు పెట్టి పంచాయతీ కార్యదర్శులు నిధులు డ్రా చేసి వారికి ఇవ్వాలి. ఇంత వరకు బాగానే ఉన్నా.. వేతనాలు మూడు నుంచి ఐదు నెలలకోసారి వస్తుండటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్కో కార్మికుడికి సగటు మూడు నెలలకు రూ.24 నుంచి రూ.30 వేలు రావాలి. పంచాయతీల్లో నిధులున్నా ఇవ్వడం లేదనే వాదనుంది. ప్రభుత్వం కొత్త విధానం పెట్టడంతో డబ్బులు డ్రా చేయడం పెద్ద సమస్యగా మారిందని అంటున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో అన్నీ అవస్థలే అన్న మాట వినిపిస్తోంది.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రభుత్వ విధుల పట్ల అంకితభావంతో పనిచేసి అధికారుల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ లోని తమ చాంబర్లో అర్హత గల అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంకితభావంతో అప్పగించిన విధులు నిర్వర్తించి, తాము పనిచేస్తున్న శాఖలో అధికారుల మన్ననలు పొందాలని కారుణ్య నియామకాలు పొందిన అభ్యర్థులకు సూచించారు.వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విధంగా అర్హులైన 8 మంది అభ్యర్థులను ఉమ్మడి కష్ణ జిల్లా పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖలలో నియమించారు. నియామకాలు పొందిన వారిలో వారి అర్హతలను బట్టి 5 మందిని జూనియర్ అసిస్టెంట్లుగా, ముగ్గురిని ఆఫీస్ సబార్డినేట్లుగా నియమించారు.

ధాన్యం కొనుగోలులో కాలయాపన తగదు

కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణస్వామి

ప్రజాశక్తి-ఉంగుటూరు

ధాన్యం కొనుగోలులో న్యాయబద్ధంగా వ్యవహరించాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి లక్ష్మణ స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని గారపాడు, పొనుకుమాడు, ఆముదాలపల్లి, తదితర గ్రామాల్లో ధాన్యం ఆరబెడుతున్న రైతులను, కౌలు రైతులను కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు ప్రజలను, రైతులను చేస్తున్న మోసాలను కప్పి పుచ్చేవిగా ఉన్నాయని వాస్తవాలు తెలియాలంటే క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోత కోసి వారం రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ధాన్యం తీసుకుని రైతు భరోసా కేంద్రానికి వెళితే ధాన్యంలో తేమ శాతం 27 ఉందని బాగా ఆరబెట్టాలని, తేమ శాతం 17 ఉంటేనే పూర్తిస్థాయిలో ధర వస్తుందని లేదంటే 1300 మాత్రమే వస్తాయని రైతులను అధికారులు తిప్పి పంపుతున్నారని చెప్పారు. దీని వల్ల రైతులు ప్రతి నిత్యం కూలీలతో ధాన్యం ఆరబెడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. దానివల్ల వేలాది రూపాయలు కూలీ రూపంలో చెల్లించడంతో పాటు అనునిత్యం అధికారుల చుట్టూ తిరుగుతూ వాతావరణంలో వస్తున్న మార్పులతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఆర్‌బీకే, మిల్లర్లు, మధ్య దళారీలు సిండికేట్‌గా కొనసాగుతున్నారా అనే సందేహాలు రైతులు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి కడవకొల్లు రామరాజు, కౌలు రైతులు సాలి శంకర్రావు, పడమట సత్యన్నారాయణ, తాటిపాముల సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యాన్ని పరిశీలిస్తున్న లక్ష్మణస్వామి

పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలంలోని మక్కపేట గ్రామంలో 'గ్రామీణా పని అనుభవ కార్యక్రమం'లో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థుల జాతీయ సేవ పథకాన్ని నిర్వహిస్తున్నారు. ఈ పథకంలో భాగంగా మక్కపేట గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ పశువులు కు వచ్చే వ్యాధులను సీజన్ల బట్టి వ్యాధులు ప్రబలుతుంటాయని వాటిని గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, అధ్యాపకులు వి.సీతా రాంబాబు గరికాపాడు కె.వి.కె శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.జస్వంత్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ఇందులో భాగంగా మక్కపేట పశువైద్యాశాల జె.వి.ఒ డాక్టర్ శ్రీరాములు, హెచ్ఎకె గురునాథం, గ్రామ మాజీ సొసైటీ అధ్యక్షుడు కొండబోలు బ్రహ్మం, కొండబోలు నాగేశ్వరరావు, జి.తిరు పతయ్య, ఇతర రైతులు, బాపట్ల కళాశాల రావెప్ విద్యార్థులు పాల్గొన్నారు.

క్రమ శిక్షణ ఎంతో అవసరం



ప్రజాశక్తి - తిరువూరు : అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా తిరువూరు నాగార్జున జూనియర్ కళాశాలలో మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకధాని లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో మండల లీగల్ సర్వీస్ అథారిటీ అధ్యక్షులు, తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ కె.మోతిలాల్ మాట్లాడుతూ జీవితంలో క్రమశి క్షణ ఎంతో ముఖ్యమని, చిన్న వయసు నుంచే క్రమశిక్షణను అలవర్చుకుంటే ఉన్నత శిఖరాల ను అందుకోవచ్చని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణలో తమను తాము నియంత్రించుకుంటే పక్కవారి హక్కులకు ఎటువంటి భంగం జరగదని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేష న్ కార్యదర్శి షేక్ గౌస్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ షేక్ బడే మియా, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ మాలవత్ రాము, సీనియర్ న్యాయవాదులు సంక్రాంతి జనార్ధనరావు, మేకల నాగేంద్రప్రసాద్, గోగి రెడ్డి కృష్ణారెడ్డి, షేక్ సుభాని, రాంబాబు, నాగరాజు, కళాశాల ప్రిన్సిపల్ శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ విజయంపై సంబరాలు



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో యుటిఎఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి బొర్రా గోపిమూర్తి గెలుపొందడంపై యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సంబ రాలు జరుపు కు న్నారు. పట్టణంలోని టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి జె.సుధానంద్, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అల్లిక నరసింహారావు, జి.ముక్తేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి.పల్లవి తదితరులు మాట్లాడుతూ గోపి మూర్తి 4 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందడం చారిత్రక విజయమన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రవికుమార్, మండల శాఖ గౌరవాధ్యక్షులు వివి.సుబ్బారావు, సహాధ్యక్షులు డి.రత్న ప్రసాద్, కార్యదర్శులు ఎం.డి మునీర్ బాషా, జి.నెహెమ్యా, టి.వి. సుజాత, జిల్లా కౌన్సిలర్లు, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మానవహక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

ప్రజాశక్తి- నందిగామ : మానవహక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని నందిగామ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ పేర్కొన్నారు. మంగళవారం నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన సభలో నందిగామ సబ్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ పాల్గొన్నారు. ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ గురించి చట్టాల గురించి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ మాట్లాడుతూ ఈ సమావేశానికి సబ్ జైలు సూపరిన్టెంట్ అధికారి చదల రామారావు షేక్ సైదా మౌళేశ్వరరావు ఆజాద్ జెట్టి కృష్ణ తారా సింగ్ దాదా హుస్సేన్ విజయ్ ప్రవీణ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

19న సదస్సును జయప్రదం చేయండి : సిఐటియు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - మైలవరం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 19న మైలవరంలో జరిగే నియోజకవర్గ కార్మిక సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శులు పిలుపునిచ్చారు. కార్మిక సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ప్రజాసంఘాల నాయకులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ధారాదత్తం చేస్తున్నాయని అన్నారు. (ఈ కార్యక్రమంలో మైలవరం, ఇబ్రహీంపట్నం, కొండూరు మండలాల సిఐటియు కార్యదర్శులు సిహెచ్.సుధాకర్, మహేష్, బాలకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పుష్పకుమారి, ఆశ వర్కర్స్ యూనియన్ సంద్రాల పిహెచ్‌సి ప్రధాన కార్యదర్శి జిల్లా అధ్యక్షురాలు పి.జ్యోతి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, మోటా వర్కర్స్ యూనియన్ నాయకులు బి.మారేశ్వరరావు, రైతుబజార్ ముఠా నాయకులు పి.సంటి, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఎర్రంశెట్టి వీరమ్మ, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికల్లో హైకోర్టు తీర్పును అమలుచేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : సాగునీటి సంఘాల ఎన్నికలో హైకోర్ట్ తీర్పు ప్రకారం అమలుచేయాలని జగ్గయ్యపేట వైసిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. సాగునీటి కమిటీల ఎన్నికల్లో రహస్య ఓటింగ్‌కు అనుమతించేలా ఆదేశాలు ఇవ్వాలని వత్సవాయి మండలం వేములనర్వ గ్రామానికి చెందిన మాజీ డిసిసి చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, రైతు కమతం రాములు హైకోర్టులో పిటిషన్ దాఖలు వేశారు. దానిని పరిశీలించిన న్యాయమూర్తి జస్టిస్ ధీరజు సింగ్ ఠాగూర్, ఎపి రైతుల సాగునీటి వ్యవస్థ నిర్వహణ చట్టం ప్రకారం మేనేజింగ్ కమిటీల్లో లేదా స్లిప్పుల ద్వారా ఎన్నుకునే విధానాన్ని రద్దుచేసి రహస్య ఓటింగ్ సైతం అనుమతించేలా ప్రత్యేక ఏర్పాట్లు, నిబంధనలతో కూడిన పనులు చేయాలని ఆదేశించిందని తెలిపారు. ఎపి రైతుల సాగునీటి సంఘాల ఎన్నికలు రహస్య ఓటింగ్ పద్ధతిలో హైకోర్టు తీర్పు ప్రకారం జరిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ పార్ట్ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి పెంటి శ్రీనివాసరావు, ఎస్‌టి నాయకులు లాహోరీ బద్దు నాయక్, ఎస్‌సి సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్, దొంగల జానకిరామ్, బొల్లం కిరణ్, బైరాబోయిన బాబు తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికులకు రూ.21వేలివ్వాలి



నిరసనలో పాల్గొన్న మహేష్, తదితరులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు 2023 డిసెంబర్ 26న తలపెట్టిన 16 రోజుల సమ్మె హామీల్లో భాగంగా మంగళవారం కొండపల్లి మున్సిపాలిటీ కార్మికులు కొండపల్లి మున్సిపాలిటీ మచ్చర్ పాయింట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 విడుదల చేసి రూ.21 వేల జీతం అమలు చేసేందుకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందని ఆ జీవోను అమలు చేయడంలో ఈ ప్రభుత్వం చొరవ తీసుకొని ఇంజనీరింగ్ కార్మికులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీధిలైట్లు మంచినీళ్ల లీకేజీ పైపులైన్, సమస్యలు ఎలక్ట్రీషన్స్, ఫిట్టర్, వెల్డర్ కంప్యూటర్ ఆపరేటర్ ఆఫీస్ వర్క్ అటెండర్స్ తదితర కార్మికులు ఇంజనీరింగ్ సెక్షన్లో నమోదు అయ్యారని, వారు చాలీచాలని జీతంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే జీతాలు పెంచి న్యాయం చేయకుంటే ఉద్యమాన్ని ఉధతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ మేస్త్రి మన్నే.వాసు, ఇంజనీరింగ్ కార్మికులు ఎలక్ట్రీషన్ శ్రీను, నోజు, వెల్డర్ డూమ్లికి రాజు, ఫిట్టర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సాగుదారులకు హక్కు కల్పించాలి : సిపిఎం



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - మైలవరం : ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న పేదలకు ఆ భూములపై హక్కులు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు, కోట కళ్యాణ్ డిమాండ్ చేశారు. మండలంలోని చంద్రగూడెం గ్రామంలో సర్వేనెంబర్ 11, 13, 14, 17 నెంబర్లలో గల భూమిని 23 కుటుంబాలు 1986 నుండి సాగు చేసుకుంటున్నారని ఆ కుటుంబాల వారిని ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, సాగుదారులకు హక్కులు కల్పించాలని కోరుతూ మంగళవారం సాయంత్రం స్థానిక తహశీల్దార్ బాలకృష్ణారెడ్డికి చంద్రగూడెంలో జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సులో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు, కోట కళ్యాణలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పేదలు సాగు చేసుకుంటున్నా భూమికి పట్టాలిచ్చారని ఫారెస్ట్ అధికారులు ఆ పట్టాలు రద్దయ్యాయని చెప్పి వేదింపులకు గురి చేయటం సరికాదన్నారు. పేదల పక్షాన నిష్పక్ష పాతంగా వ్యవహరించాల్సిన అధికారులు ఒంటెద్దు పోకడలు పోతున్నారని విమర్శించారు. ఉన్నతాధికారులు స్పందించి ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న పేదలకు పట్టాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, కమిటీ సభ్యులు రావుల సుబ్బారావు, సాగుదారులు పాల్గొన్నారు.

మానవ హక్కుల దినోత్సవం



మాట్లాడుతున్న సంపర శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా భారత రాజ్యాంగం మానవ హక్కులు అనే అంశంపై సెమినార్ క్రాంతి హై స్కూల్లో మంగళవారం జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా అఖిలభారత లాయర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సంపర దుర్గా శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడినదన్నారు. ప్రజలు కుల మత, భాష, లింగ, ప్రాంత జాతి, మొదలు తారతమ్యాలు లేకుండా అందరూ సమానమే అని తెలియజేసిందన్నారు. కార్మిక కర్షక మహిళా ఉద్యమాలు జాతీయ ఉద్యమంలో భాగంగా జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వెనిగళ్ళ మురళీమోహన్, న్యాయవాది ఏ ఎల మందయ్య, న్యాయవాది సిహెచ్.నాగరాజు, కొండపల్లి జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి ఎస్‌కె.సర్దార్ సాహెబ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



బోనస్ పంపిణీ చేస్తున్న చలసాని

బోనస్ పంపిణీ

ప్రజాశక్తి - మైలవరం : పాల ఉత్పత్తిదారులకు సుమారు రూ.2 లక్షలు బోనస్‌ను చలసాని ఆంజనేయులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వులకు మినరల్ మిక్చర్, క్యాల్షియం, నులిపురుగుల టాబ్లెట్లను వాడుతూ ఉండాలన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని పాల కేంద్రాలకు పాలు పోసి రైతులు అధిక బోనస్‌ను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ ఎజిఎం అన్వేష్, క్లస్టర్ మేనేజర్ టి.సాంబశివ మూర్తి, సంఘాల అధ్యక్షులు, వేతన కార్యదర్శులు సూపర్వైజర్లు రైతులుపాల్గొన్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - మైలవరం : రెవెన్యూ గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ శుభం నో క్వాల్ అన్నారు. మండలంలోని చంద్రగూడెం గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన అసిస్టెంట్ కలెక్టర్ నోక్వాల్ మాట్లాడుతూ రైతులు వారి భూములకు సంబంధించి తప్పులుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేస్తారన్నారు. 45 మంది రైతులు అర్జీలి చ్చినట్లు తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి తెలిపారు.

రైతుల సమస్యలపై 13న రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రైతుల సమస్యలపై ఈనెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేయనున్నట్లు మాజీ మంత్రి, వైసిపి పశ్చిమ ఇన్‌చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం అన్నదాతకు అండగా వైసిపి పోస్టర్‌ను వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలోని వెలంపల్లి కార్యాలయంలో మాజీ మంత్రి వెలంపల్లి, ఎమ్మెల్సీ రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. డిసెంబర్ 13 న ఎన్టీఆర్ జిల్లా వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నా, విజ్ఞాపన పత్రం అందజేసే కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న రైతులు, వైసిపి శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రెవెన్యూ సదస్సుల్లో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి - భవానీపురం : ప్రజా ప్రభుత్వంలో తక్షణమే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని పలువురు రెవెన్యూ అధికారులు చెప్పారు. మంగళవారం రెండో విడత రెవెన్యూ సదస్సు విద్యాధరపురంలోని షాదీఖానాలో జరిగింది. ఈ రెవెన్యూ సదస్సుకు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజలు పాల్గొన్నారు. విజయవాడ పశ్చిమ రెవెన్యూ సదస్సుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ రెవెన్యూ సదస్సులో స్పెషల్ ఆఫీసర్, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ విద్యాసాగర్, విజయవాడ పశ్చిమ తహశీల్దార్ ఎస్.కె ఇంతియాజ్ పాషా, డిప్యూటీ తహశీల్దార్ డి.రిబ్కా రాణి, రీ సర్వే డిటిఒ విజయలక్ష్మి, పలువురు అధికారులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. సదస్సులో తొలుత ముఖ్య మంత్రి సందేశం చదివి వినిపించారు. మండల పరిధిలోని ప్రభుత్వ భూముల వివరాలు చదివి వినిపించటం జరిగింది. 22ఎ జాబితా, చుక్కల భూముల అభ్యంతరాలు స్వీకరించారు.

మహిళలపై దాడులను అరికట్టాలి : ఐద్వా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): బాలికలు, మహిళలపై హింస, అత్యాచార, లైంగిక వేధింపులను ప్రభుత్వాలు అరికట్టాలని ఐద్వా మచిలీపట్నం నగర కార్యదర్శి కొడాలి సుజాత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రం లో మహిళలపై హింస- బాలికలపై లైంగిక వేధింపులను నిరోధించాలని కోరుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నగర కార్యదర్శి కొడాలి సుజాత మాట్లాడుతూ ప్రతి రోజుకి మహిళలపై వెయ్యి నేరాలు జరుగుతున్నాయని జాతీయ ఆరోగ్య సర్వే లెక్కలు చెబుతున్నాయన్నారు. రోజుకు 93 మంది మహిళలు రేప్ గురవుతున్నారని, 93 మందిలో



మాట్లాడుతున్న ఐద్వా మచిలీపట్నం కార్యదర్శి సుజాత

మూడో వంతు మైనర్ బాలికలు ఉంటున్నారని ఆమె అన్నారు.రాజకీయ నాయకులపలుకుబడి అధికార, అర్ధబలాలతో కేసులు లేకుండా చేసే ధోరణి ఈ కాలంలో పెరుగుతుందని ఆమె అన్నారు. నేరస్తులు సామూహిక అత్యాచారాలకు పాల్పడటమే కాకుండా హత్యలు చేయుట ఈ మధ్యకాలంలో పెరిగిందని ఆమె అన్నారు. మహిళలకు సమాన భాగస్వామ్యం, న్యాయం, భద్రత ప్రభుత్వ పరంగా అందాలన్నారు. ఈ సమావేశానికి మహిళా సంఘం నగర అధ్యక్షులు సిహెచ్.విజయ లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, కొడాలి శర్మ, సిఐటియు జిల్లా కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం, జిల్లా నాయకులు టి.చంద్రపాల్, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి ఎన్.ఎస్.నారాయణ, సిఐటియు కార్యదర్శి సి.జయరావు, మహిళా సంఘం నాయకులు టి చాందిని దుర్గ, సిహెచ్.అరుణకుమారి, ఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



శ్రీజ్యోతి పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉయ్యూరు: విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన పాలిటెక్ ఫెస్ట్-2024లో శ్రీజ్యోతి పాలిటెక్నిక్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించారు. ఫెస్ట్లో 129 ప్రదర్శనకు రాగా అందులో తమ కళాశాల మెకానికల్ విభాగం విద్యార్థులు ప్రదర్శించిన వైర్ లెస్ సోలార్ బేస్డ్మల్టి పర్పస్ అగ్రికల్చర్ రోబోట్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం లభించిందని కళాశాల సెక్రటరీ సూరపనేని వెంకటరమణ, ప్రిన్సిపాల్ జన్ను శివకుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించిన విద్యార్థులను సెక్రటరీ, ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

వ్యాక్స్ సెట్టర్ కోర్సుపై ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ మరియు మచిలీపట్మం ఇమిటేషన్ జ్యువెలరీ పార్క్ సంయుక్త అద్వర్యంలో మచిలీపట్నం ఇమిటేషన్ జ్యువెలరీ పార్క్ మెంబెర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవరణలోని స్కిల్ హబ్‌లో వ్యాక్స్ సెట్టర్ కోర్సుపై ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జ్యువెలరీ పార్క్ సెక్రెటరీ ఎ.జితేంద్ర కుమార్ తెలిపారు. శిక్షణా కార్యక్రమం ఈ నెల 16 వ తేదీ నుండి ప్రారంభమవుతుందని, ఈ కోర్స్కు 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా మరియు డిగ్రీ పూర్తి చేసిన 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు అర్హులు అన్నారు. రెండు నెలల ఈ కోర్సు, ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9966489796 లేదా 9346695395కు సంప్రదించాలని తెలిపారు.



సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-పమిడిముక్కల: క్రిస్మస్ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం మేడూరు సిబిసిఎంసి చర్చిలో జరిగిందని పాస్టర్ రెవరెండ్ పాస్టర్ రాజారత్నం తెలిపారు. మంగళవారం మేడూరు సిబిసిఎంసి చర్చిలో ఈస్ట్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సంపత్, సీమియోను పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం : ఎస్పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పోలీసు కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు స్పష్టం చేశారు. పమిడిముక్కల పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఎం.రామకోటేశ్వరరావు గత నెల 13 న రోడ్డు ప్రమాదంలో మరణించడంతో పోలీసు శాఖ నుండి మంజూరు చేయబడిన విడో ఫండ్ రూ.50 వేలు మరియు ఇన్సిడెంటల్ చార్జెస్ రూ. 25, వేల చెక్కులను జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం రామకోటేశ్వర రావు సతీమణి ఎం. దుర్గాభవాని అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే సిబ్బంది దుర్మరణం చెందడం ఎంతో బాధాకరమన్నారు. పోలీసు శాఖ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా



ఉంటుందని హామీ ఇచ్చారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తమను సంప్రదించవచ్చని సూచించారు. ఇంకా, కుటుంబానికి రావాల్సిన ఇతర ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చూడటం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కమ్యూనిస్టు నాయకులు కృష్ణారావు మృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ: దివిసీమలో సీనియర్ కమ్యూనిస్టు, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా ప్రస్థానం ప్రారంభించి చివరి వరకు ఎర్రజెండాను నమ్మిన సింహాద్రి కృష్ణారావు (85) మంగళవారం ఉదయం కన్నుమూశారు. ఆయన గత



కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన రైతు కూలీ సంఘం, విరసం లాంటి ప్రజా సంఘాల్లో పని చేశారు. ఆయనకు భార్య. ఇద్దరు కుమారులు. ఓ కుమార్తె ఉన్నారు. ఇటీవల మూడేళ్ల క్రితం కుమారుడు మృతిచెందాడు. కృష్ణారావు మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, కోడూరు మండల నాయకులు ఆవుల బసవయ్య సంతాపం తెలిపారు మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు కృష్ణారావు భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి నివాళు లర్పించారు. లిబరేషన్ పార్టీ నాయకులు మారిపోయిన పులిందర్రావు, బండారు వెంకటేశ్వరరావు, విరసం నాయకులు రావే రా, పిడిఎం నాయకులు క్రాంతి కే, ఎన్‌పిఎస్ నాయకులు చిన్న, డిటిఎఫ్ నాయకురాలు భానుమతి, న్యాయవాది పరుచూరి రాఘవేంద్రరావు తదితరులు కృష్ణారావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

మినుము రైతులకు అవగాహన

ప్రజాశక్తి-మోపిదేవి: మినుము యాజమాన్య పద్ధతులపై కృషి విజ్ఞన కేంద్రం, ఘుంటశాల శాస్త్రవేత్తలతో మంగళవారం రావివారిపాలెంలో రైతుల అవగాహన సదస్సు జరిగింది. కెవికె సమన్వయకర్త డాక్టర్ సుధారాణి, పల్లాకు తెగులు యాజమాన్యంపై రైతులతో చర్చించారు. డాక్టర్ వెంకటలక్ష్మి బంగారు తీగ వృద్ధి చెందకుండా మినుము పంటలో యాజమాన్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. డాక్టర్ రేవతి ఎలుకల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త నవీన్, మంజువాణి, కృష్ణవేణి పాల్గొన్నారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల బాపట్ల విద్యార్థుల జాతీయ సేవా పథకం ముగింపు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన రైతులు జొన్నలగడ్డ పిచ్చేశ్వరావు, వేములపల్లి పిచ్చేశ్వరావు, మాధవ రావు, మధుబాబు ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



మానవ హక్కులపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ: ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ



న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మానవ హక్కుల మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలో ప్రతిఒక్కరూ తమ హక్కుల గురించి తెలుసుకోవడంతో పాటు బాధ్యతలు కూడా తెలుసుకోవాలని కోరారు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎన్ నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకుల నుండి జ్ఞానాన్ని పొందే హక్కును కలిగి ఉన్నారని తెలిపారు. దానితో పాటు క్రమశిక్షణతో మెలగాలని బాధ్యతను కూడా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి వెంకటేశ్వరరావుతో పాటు జనసేన పట్నం పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబును శాలువాలతో సత్కరించారు.



రైతు సేవా కేంద్రం వద్ద ఆందోళన

ప్రజాశక్తి-కంకిపాడు: గత నాలుగు రోజులుగా ధాన్యం సేకరించకుండా కనీసం తేమ శాతం రీడింగ్ కూడా తీయకుండా ఏదో ఒక సాకులు చూపిస్తూ కాలయాపన చేస్తున్న రైతు సేవ కేంద్రం ఉద్యోగులు, విఆర్ఓ తీరుకు నిరసనగా గొడవర్రు గ్రామ రైతులు మంగళవారం రైతు సేవా కేంద్రం వద్ద ఆందోళన నిర్వహించారు. కోత కోసి ఎంతో కష్టపడి ఆరబెట్టుకుని రీడింగ్ తీసి కాటా వేయమని చెప్పడానికి రైతు సేవా కేంద్రానికి వెళ్లిన రైతులకు ఉద్యోగుల నుండి చీత్కరింపులు ఎదురవుతున్నాయి. కనీస మర్యాద కూడా ఇవ్వకుండా ఉద్యోగులు వారికి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని రైతులు వాపోతున్నారు. రైతుల ఆందోళన తెలుసుకుని అక్కడికి చేరుకున్న తాసిల్దార్ రైతులను సముదాయించి బుధవారం ఉదయం ఆరు గంటలకు కాటా వేసి లోడు ఎత్తే ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శులు శివశంకర్, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

నాగబాబుకు మంత్రివర్గంలో స్థానంపై హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబుకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కడం సంతోషం కలిగిస్తుందని అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గుడివాడ శేషుబాబు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం శేషుబాబు నాగబాబును కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలుతెలిపారు. పార్టీ కోసం ఆయన పడిన కష్టానికి తగిన గుర్తింపు లభించిందని కష్టకాలంలో నాగబాబు పార్టీకి తోడుగా నిలిచారని పేర్కొన్నారు. అదే విధంగా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు కూడా నాగబాబుని మంత్రి మండలిలోకి తీసుకోవడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు.





ప్రజాశక్తి-కంకిపాడు: రాష్ట్ర మంత్రివర్గంలోకి చేరనున్న జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబును పెనమలూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ముప్పా రాజా మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు అమ్మిశెట్టి వాసు, పున్నాన కిషోర్, పచ్చిపాల శేఖర్, మంతెన రత్నకుమార్, గోపి, రంజిత్ పాల్గొన్నారు.

టిడ్కో కాలనీలో సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-గుడివాడ : అ టిడ్కో కాలనీలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. గుడివాడ టిడ్కో కాలనీలో అంతర్జాతీయ మానవహక్కుల హింసా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని మాట్లాడుతూ కాలనీలో మహిళలపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడ్కో కాలనీ వాసులు బి రాణి, ఓ భారతి, పి రాజేశ్వరి, ఆర్ దివ్య, టి వీరమ్మ, డి పద్మ కుమారి, వై సత్యవతి, ఎస్ మేరీ, పి లావణ్య, పి అనిత, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఆర్ కొండ తదితరులు పాల్గొన్నారు.



ఆగని అక్రమ తవ్వకాలు

- యథేచ్ఛగా గ్రావెల్ తరలింపు - మారేది ప్రభుత్వాలే... అక్రమార్కులు కాదు
- కాసుల వర్షం కురిపిస్తున్న బుడమేరు వరద

ప్రజాశక్తి - జి.కొండూరు : విజయవాడ రూరల్ షాబాద్ జక్కంపూడి ఏరియాలో కూటమి నాయకులు అర్థరాత్రి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని ప్రైవేట్ వెంచర్లకు తరలిస్తున్నారు. టిడ్కో గృహాలకు సమీపంలో ప్రమాద భరితంగా ఈ తవ్వకాలు సాగిస్తున్నారు. ఆర్‌ఎస్ నెంబర్ 88లో నెల రోజులుగా ఇదే తంతు కొనసాగుతుంది. కొండలను పిండి చేసి ఇప్పటికే వేల క్యూబెక్కుల గ్రావెల్ తరలించుకుపోయారు. గత ప్రభుత్వంలోనూ ఈ ఏరియాలో విచ్చలవిడిగా మట్టి తవ్వకాల్లో అక్రమార్జన చేశారు. గత ప్రభుత్వంలో ఇక్కడ అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన వాసా నాగరాజు, ఇతరులు తిరిగి తవ్వకాలు జరుపుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పార్టీ కండువాలు మార్చి కూటమి ప్రభుత్వంలోనూ తమ హవా సాగిస్తున్నారని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ అక్రమ మట్టి తవ్వాకాలకు అడ్డుకట్ట పడటం లేదు. మారేది ప్రభుత్వాలే అక్రమార్కులు కాదు. ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినాల్లో అదును చూసుకొని మట్టిని తవ్వేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఇక్కడ భారీగా మట్టి తవ్వకాలు జరగటంతో ఈ ప్రదేశంలో ఆడిట్‌లు జరుగుతున్నాయి. అక్రమార్కులను నెగ్గు తేల్చే వరకు ఇక్కడ ఏ విధమైన మట్టి తవ్వకాలు జరపొద్దని చెప్పిన యధా విధిగా తవ్వకాలు జరుగుతున్నాయి. అక్టోబర్‌లో వచ్చిన బుడమేరు ప్రవాహానికి ఇక్కడ కొండ చర్యలు విరిగిపడ్డాయి. దీంతో క్యూబెక్కుల్లో గ్రావెల్ ఏర్పడింది. ఏ విధమైన బ్లాస్టింగ్ ఖర్చులు లేకుండానే గ్రావెల్ లభించడంతో ఆదివారం అర్థరాత్రి ఇక్కడ గ్రావెల్‌ను స్థానిక వెంచర్లకు తరలిస్తున్నారు. గ్రామస్తులు వీరిని అడ్డుకొని రెవెన్యూ, మైనింగ్ అధికారులకు సమాచారం అందించగా ఒక లారీ, ఒక పొక్లెయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఘటన జరిగి రెండు రోజులు కావస్తున్నా ఇప్పటివరకు ఆ వాహనాలపై ఏ విధమైన కేసులు నమోదు చేయకపోవడం కొసమెరుపు. పైగా అధికారులు ముడుపులు అందుకున్నారని దానివల్లనే కేసును నీరుగార్చే ప్రయత్నం జరుగుతుందని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.



పట్టుబడిన పొక్లెయినర్



రాత్రి సమయంలో లారీలోకి గ్రావెల్ నింపుతున్న దృశ్యం

గతంలో కలెక్టర్‌కు మట్టి తవ్వకాలపై ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే వసంత

గతంలో ఇక్కడ గ్రావెల్ తవ్వకాలు జరిగేటప్పుడు వైసిపి అధికారంలో ఉండగానే అదే పార్టీ నేతలపై ఫిర్యాదు చేశారు. ఎంఎల్‌ఏ వసంత కృష్ణ ప్రసాద్, ఆ తర్వాత పార్టీ మారి మరలా ఎంఎల్‌ఏగా ఇదే నియోజకవర్గంలో కూటమి నుండి ఎంఎల్‌ఏగా గెలిచారు. ఇప్పుడు ఈ అక్రమ తవ్వకాలపై ఎలా స్పందిస్తారో చూడాలి.

కలంకారీలో లీలావతికి పిహెచ్‌డి ప్రదానం



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 'ఆంధ్రప్రదేశ్‌లో కలంకారి కళ కృష్ణా జిల్లాలో ప్రధాన పరిశీలన' అనే అంశంపై పరిశోధన చేసిన పామర్తి లీలావతికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పిహెచ్‌డి పట్టాను ప్రదానం చేసింది. విజయవాడలోని పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకురాలుగా పనిచేస్తున్న లీలావతి కలంకారికి ప్రసిద్ధి చెందిన కృష్ణా జిల్లా పెడనలో ఉన్న కలంకారి పరిశ్రమపై ఐదేళ్లపాటు పరిశోధన చేశారు. నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సోమశేఖర్ గైడ్‌గా వ్యవహరించారు. కలంకారీ పరిశ్రమ చరిత్ర, సంస్కృతి, దేశ విదేశాల్లో ఉన్న ప్రాధాన్యం, ఆదరణ, కార్మికుల జీవన స్థితిగతులపై లీలావతి సమగ్రంగా పరిశోధనలో తేల్చారు. తాను ఐదేళ్లుగా చేసిన పరిశోధనకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కరాటేలో తిరువూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : ఈ నెల 8న చిలకలూరిపేటలో న్యూ షావులిన్ కుంఫూ అండ్ కరాటే జాతీయ స్థాయి కుంగ్ ఫు అండ్ కరాటే పోటీల్లో తిరువూరు డ్రీమ్ ఇండియా స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కట్టా విభాగంలో పెద్ది బోయిన సింధు శ్రీ రావెల ప్రతిష్ట పౌల్ రావెల ప్రశస్త దురిశెట్టి దీక్షిత షేక్ ఇమామ్ మోహిత్ ప్రథమ స్థానం సాధించారని, అని గళ్ళ చరణ్ సాయి పవన్ అనిగళ్ళ పూర్ణ తేజస్వి తమ్మిశెట్టి లక్ష్మీ ప్రసన్న ద్వితీయ స్థానం సాధించారని స్కూల్ ప్రిన్సిపాల్ ఇంద్రాణి మండల్ తెలిపారు. కుమిటే విభాగంలో అణిగి ళ్ళ శ్రీశారద మనస్వి అని గళ్ళ నిఖిల్ సాయి పవన్ పళ్ళ కనక వర్షిని ప్రథమ స్థానం సాధించగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఇంద్రాణి మండల్‌తో పాటు ఏవో ప్రియా రాజ్ పాత్ర ఇన్చార్జి పెద్దిబోయిన నాగశివ రావు కరాటే కోచ్ ఎం.రేవంత్ కుమార్ తదితరులు అభినందించారు.



సెమినార్‌కు హాజరైన విద్యార్థులు

హక్కులను రక్షించుకోవాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి శ్రీదేవి

ప్రజాశక్తి - విజయవాడ : అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా ఐద్వా సెంట్రల్ సిటీ కార్యదర్శి జి.ఝాన్సీ ఆధ్వర్యంలో రాధానగర్‌లోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి మాట్లాడుతూ మహిళా హక్కులు మానవ హక్కులే అని, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. మహిళలపై హింస అఘాయిత్యాలు రోజురోజుకి పెరిగి పోతున్నాయని, ఆడపిల్లలకు రక్షణ కరువైందని, మహిళలు స్వేచ్ఛగా ధైర్యంగా జీవించే హక్కుకు భంగం వాటిల్లుతుందని అన్నారు. ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో బత కాలని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో మహిళలకు పురు షులతో సమాన అవకాశాలు కల్పించారని అన్నారు. మన హక్కులు, విధులు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సుజాత, ఐద్వా నాయకులు సావిత్రి పాల్గొన్నారు.

దుర్గమ్మ అలంకరణకు బంగారు గాజులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం గుంటుపల్లి, కృష్ణా జిల్లాకు చెందిన హర్షిత్ కుమార్ పెడర్ల, కుటుంబసభ్యులు అమ్మవారి అలంకరణ నిమిత్తం మంగళవారం ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.రత్న రాజుని కలిసి 11.5 గ్రాముల బరువు కలిగిన బంగారు గాజులను కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా వీరికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులుచే వేదార్వచనం చేయించగా , డిప్యూటీ ఈవో శ్రీ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం చిత్రపటం అందజేశారు.

ఆరోగ్యశ్రీ సేవలు అస్తవ్యస్తం

ఆస్పత్రుల నిర్వాకంతో రోగుల అవస్థలు

విజయవాడ : విజయవాడలో ప్రముఖ క్యాన్సర్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీలో కీమోథెరపీ మంజూరైన రోగులకు పరీక్షల నిమిత్తం డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు చెబుతున్నారు. క్యాన్సర్ నిర్ధారణకు చేయవలసిన వైద్య పరీక్షలకు సుమారుగా రూ.50 వేలు వరకు రోగులు ఖర్చు చేస్తారు. ఈ పరీక్షల్లో క్యాన్సర్ కణాలు ఉంటే నిర్ధారణ అయితే మాత్రమే ఆరోగ్యశ్రీలో కీమోథెరపీని ఉచితంగా చేస్తారు. అక్కడి వరకు బాగానే ఉన్నా కీమోథెరపీ ప్రాసెస్‌లో రోగి ఆరోగ్య స్థితి క్లిష్టంగా ఉంటే ఒకే డోస్ కీమోథెరపీని మూడుసార్లుగా అందిస్తారు. ఆ ప్రాసెస్‌లో కీమోథెరపీ ప్రారంభించిన మొదటి డోస్ వరకు ఉచితంగా పరీక్షలు చేసి తరువాత మిగిలిన రెండు డోస్‌లకు రోగులనే ఖర్చు పెట్టుకోమని హాస్పటల్ సిబ్బంది చెప్తున్నారు. హాస్పిటల్‌లో ఉండి ఆరోగ్య మిత్ర, ఆరోగ్యశ్రీ సిబ్బంది, వీరందరి మీద ఉండే టీం లీడర్ కూడా అదే చెప్తున్నారు. పేరుకు మాత్రమే ఆరోగ్యశ్రీ సిబ్బంది వాళ్లు రోగులకు సహాయకులుగా ఉండాల్సింది పోయి హాస్పిటల్ సిబ్బందిలా మారి వైద్యం చేయించుకోవడానికి వచ్చిన పేదలను పరీక్షల పేరుతో నిరుపేదలుగా మారుస్తున్నారు. ఈ విషయాల గురించి దీనికి సంబంధించిన ఉన్నతాధికారులకు ఫోన్ చేసినా స్పందించడం లేదు. ముఖ్యంగా ప్రవేట్ హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ సేవలు పేరుకే ఉచితం రక్త పరీక్షలు అదనం అన్నట్లుగా వుందని పలువురు అంటున్నారు.



లింగ ఆధారిత హింసను వ్యతిరేకించాలి: వసంత బాల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్: నేడు ప్రతి ఇంట్లోను మహిళలు లింగ ఆధారిత హింసను ఎదుర్కొంటున్నారని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి వి.వసంత బాల తెలిపారు. విజయవాడ మారిస్ స్టెల్లా కాలేజ్ ఆడిటోరియం హాల్‌లో లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా కేంద్ర మహిళా, శిశుఅభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎండబ్ల్యుసిడి) ఆదేశాలకు అనుగుణంగా జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్ల్యు) న్యూఢిల్లీ సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ మధ్యాహ్నం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి వి.వసంత బాల మాట్లాడుతూ పలు రకాల హింసలు మహిళలుఎదుర్కొంటున్నారని అందులో గృహ హింస, లైంగిక హింస, పని ప్రదేశంలో లైంగిక హింస, వరకట్న హింస, కించపర్చే హింస, మహిళల పట్ల క్రూరత్వం, మాన భంగాలు, వరకట్న మరణాలు, మహిళల అక్రమ రవాణా తదితరమైన ఉన్నాయని వాటిని అరికట్టాలన్నారు. మహిళా కమిషన్ మెంబర్ బూసి వినిత మాట్లాడుతూ హింసలు, బాల్య వివాహాలు అరికట్టడానికి మహిళలు, విద్యార్థినులు చట్టాలను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా ద్వారా అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని సమస్యలను కొనితెచ్చుకోకూడదని విద్యార్థినులకు సూచించారు. మహిళా కమిషన్ మెంబర్ రుకియా భేగం మాట్లాడుతూ మహిళలు ఏ సమస్య ఎదురైనా ధైర్యంగా కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అవసరమైతే సైబర్ విభాగం ఇస్తున్న అత్యవస నెంబర్ 1930 ను ఉపయోగించుకోవాలన్నారు. ఆపదలో ఉన్న మహిళలు 112ను ఉపయోగించుకోవాలన్నారు. మేరిస్ స్టెల్లా కాలేజ్ ప్రిన్సిపాల్ సిస్టర్ జసింతా క్వాడ్రస్, కృష్ణా యూనివర్శిటీ ప్రొఫెసర్ ఎన్.ఉష మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ పీడీ ఉమాదేవి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ ప్రసాద్, సెర్ప్ ప్రతినిధి రాజేశ్వరి, వివిధ ఎన్జీవో ప్రతినిధులు సూయజ్, విద్యాకన్న, వివిధ మహిళా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



సదస్సును ప్రారంభిస్తున్న వక్తలు

అమెజాన్ సంభవ్ సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తమ వార్షిక 'సంభవ్ సమ్మిట్' ఐదవ ఎడిషన్ విజయవంతంగా నిర్వహించినట్లు, అమెజాన్ సంస్థ ప్రతినిధి ఎం.అనిల్ కుమార్ తెలిపారు. నగరంలోని అమెజాన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. 'వికసిత్ భారత్' పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. తమ వృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యంతో చిన్న వ్యాపారాలను వేడుక జరుపుకోవడానికి, మద్దతు ఇవ్వడానికి, వాటిని బలోపేతం చేయడానికి అమెజాన్ చేస్తున్న ప్రయత్నాల్లో సంభవ్ సమ్మిట్ ఓ భాగం అని తెలిపారు. ఇందులో భాగంగా, అమెజాన్ డిపిఐఐటితో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుందని తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను అమెజాన్ యొక్క గ్లోబల్ మార్కెట్‌ప్లేస్‌లలో విక్రయించడానికి సోర్సింగ్ చేస్తుందని, హోమ్, కిచెన్ ఉత్పత్తులు, దుస్తులు, వస్త్రాలు, బొమ్మలు, ఆరోగ్యం, పోషకాహార సప్లిమెంట్లు, ఆయుర్వేద ఉత్పత్తులు మొదలైన వాటితో సహా వివిధ రంగాల నుండి ఎగుమతులను అమెజాన్ కొనసాగిస్తుంద తెలిపారు.

చిన్నారులకు పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి - తిరువూరు : స్థానిక బైపాస్ రోడ్డులోని పరిపూర్ణ సేవా సంస్థ లో ఆశ్రయం పొందిన చిన్నారులకు పోషకాహారం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తిరువూరు ఆధ్వర్యంలో దాతలు దార రామకృష్ణ, డాక్టర్ కన్నెగంటి కృష్ణ చైతన్యల వితరణతో 30 మంది అనాథ బాలలకు బిస్కెట్లు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం, కొమ్మినేని రాజేష్ ఖన్నా, నాగుబండి రాజేశ్వరరావు, నాళ్ళ రాజారావు, నాగుబండి ప్రకాశరావు, గుండా రంగారావు తదితరులు పాల్గొన్నారు.